THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 — సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 299 ** హైదరాబాద్, మంగళవారం, 16-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిశాపి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

రాజకీయ నాయకులు 60 ఏళ్ళకు రిటైరు కావాలని భావే సూచన

వారణాసి, నవంబర్ 15

అరవై సంవత్సరాలు రాగానే రాజకీయ నాయకులు రిటైరు కావాలని భూదాన యజ్ఞ నాయకుడు సర్వోదయ ముఖ్యుడునగు ఆచార్య వినోబాభావే సహర్షా అనుచోట ఒక బహిరంగసభలో సూచించినట్లు తెలుస్తున్నది. న్యాయమూర్తులుకూడా 60వ యేట రిటైరవుతుండగా రాజకీయ నేతలు సర్వకాలాలా నెత్తి కొట్టి ఎందుకు కూర్చోవాలి అని ఆచార్యభావే ప్రశ్నించారు. 60 సంవత్సరాలు దాటిన తర్వాత ఎవరినీ ఎన్నికల్లో పోటీ చేయనీయరాదని ఆయన పేర్కొన్నారు.

లఢక్ నిసైనిక మండలంలో తిరిగి చైనా సేనలు

కొలంబో ప్రతిపాదనల్ని ఉల్లంఘించి తీవ్రత సృష్టింప బడుతున్నట్టు కొలంబో రాజ్యాలకు భారత పత్రం

న్యూఢిల్లీ, నవంబర్ 15

లఢక్ లో నిసైనిక మండలముగా నిరూపింపబడిన 20 కిలోమీటర్ల ప్రదేశంలోను తిరిగి చైనా తన సైనికులను నిలిపినటు నేడు లోకసభలో విదేశాంగశాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియబరిచారు.

లఢక్ నిసైనిక మండలంలో చైనా సైనిక సమీకరణను గురించి గత సెప్టెంబర్ 21న భారత ప్రభుత్వం ఒక వివరణ పత్రాన్ని ఢిల్లీలోగల కొలంబో రాజ్యాల ప్రతినిధులకు అందజేసినట్లు కూడా శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు. బుద్ధిపూర్వకంగా ఎట్టి కవ్వింపు లేకుండానే దురాక్రమణ చర్యలకు తిరిగి చైనా పూనుకొని ఉత్తర సరిహద్దుల్లో ఈ తీరున తీవ్ర పరిస్థితి సృష్టించడం కొలంబో ప్రతిపాదనల్ని పూర్తిగా ఉల్లంఘించడమేనని భారత ప్రభుత్వం కొలంబో రాజ్యాలకు తెలిపింది.

సిక్కింలోకి 7సార్లు దురాక్రమణ

చైనా దురాక్రమణ చర్యలు, కాల్పుల పరిస్థితులకు సంబంధించి నేడు లోకసభలో ప్రభుత్వ దృష్టి నాకర్షిస్తూ తెలిపిన ఒక తీర్మానానికి జవాబిస్తూ రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ సిక్కింలో చైనా సైనికులు ఏడు పర్యాయాలు తొచ్చుకువచ్చారని వెల్లడించారు. రెండుదినాల క్రితం డాంగ్‌చాయివద్ద చైనా కాల్పులను ప్రస్తావించి అయన చైనా సైనికులు సంఖ్యలో చైనా సైనికులకన్న చాలా తక్కువగా ఉన్నప్పటికీ శత్రు సైనికులకే అధిక నష్టం కలిగించగలిగారన్నారు. సెప్టెంబరులో సిక్కిం సమీపానికి చైనా తన [illegible] తెచ్చినప్పటినుండి డాంగ్ చాయి వారు గట్టిగా స్థిరపడి ఉంటుకుడా శ్రీ చ్యవన్ అన్నారు. [illegible]చాయి ప్రాంతంలో ఇరుకు [illegible]వం సెప్టెంబరు 21 న, 26 న రెండు సార్లు దురాక్రమణలు కాల్పులుసాగి ఉన్నాయి. 26 న ముగ్గురు భారత సైనికులు చైనీయులు అవహరించి కొంపోయారు, వారినింకా మనకు స్వాధీనపరచలేదు.

చైనా సైనికులు కాల్పులు జరిపి చొచ్చుకువస్తే మన సైనికులు ఎదురు కాల్పులు జరుపడంవల్లనేనా లేక పాకిస్తానీలను తరిమినట్లు తరిమివేయడం ఉంటుందా ఉండదా అని పలువురు సభ్యులు ప్రశ్నించారు. రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ జవాబిస్తూ ప్రధానముగా మన సేనలు రక్షణకు కృషిచేస్తాయనీ [illegible]న్నిబట్టి యుద్ధచర్యలు కూడా [illegible]కుతాయి కాని ఎప్పుడెలా ఏ [illegible] తీసుకోబడేది చెప్పజాలమన్నారు.

పర్వత సేనా దళాలు

లోకసభలో మరో ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ చ్యవన్ మంజూరైన పర్వత సేనా దళాలన్నీ ఇప్పుడేర్పరుపబడుతున్నాయనీ అందులైన సన్నాహాలు అనుకున్నట్లు సాగుతున్నాయనీ చెప్పారు.

పెకింగ్‌లోని భారత ప్రతినిధి

సెప్టెంబరు 30 న చైనా వార్షికోత్సవాలనుండి భారతప్రతినిధి వాకౌట్ జరుపవలసి వచ్చిన పరిస్థితిపై నేడు లోకసభ సభ్యులు ఆక్షేపణ తెలిపి మన ప్రతినిధి చైనా ప్రభుత్వ సమావేశాలకు హాజరు కారాదని ఆదేశించాలని కోరారు. ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి జోక్యం కల్పించుకొని ఈ సూచనను తిరస్కరించారు. భారత ప్రతినిధి ఏమాత్రపు సంబంధాలు ఎవరితో ఉంచుకోవాలన్నా ఇటువంటి సమావేశాలే ఆస్థానమన్నారు. మరో ప్రశ్నకు శ్రీమతి లక్ష్మీమీనన్ జవాబిస్తూ పెకింగ్‌కు పూర్తి స్థాయి రాయబారిని పంపే ప్రతిపాదన ఏమీ ఆలోచనలో లేదన్నారు.

ఖాట్మండులో నెహ్రూ జయంతి

ఖాట్మండు, నవం 15

నెహ్రూ జయంతి బాల దినవసము సందర్భంగా నిన్నటిదినంఇక్కడిభారత రాయబార కార్యాలయం యేర్పాటు చేసిన పిల్లల మేలాలో వేలాది నేపాలీ మరియు భారత బాలలకు విందవు రైలు ఏనుగు గుర్రంసవారీ అవకాశం కల్పించబడింది ఈ ప్రదర్శనకు భారత రాయబారి శ్రీమన్ నారాయణ హాజరైనారు. బాలల ఆటలపోటీలలో గెలుపొందిన బాలలకు శ్రీమతి నారాయణ బహుమతుల పంచారు.

పరిధానిచే 15 తులాల బంగారు బాండ్ల కొనుగోలు

న్యూఢిల్లీ, నవం 15

ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి 15 తులాల బంగారాన్ని బంగారు బాండ్లలో పెట్టారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ తమ సభ్యుల నుండి బంగారు బాండ్లలో 2లక్షల గ్రాముల బంగారాన్ని పెట్టేందుకు తీర్మానించింది. శ్రీమతి లలితా శాస్త్రి, వారి కూతుళ్లు ఇద్దరు ఈ బంగారాన్ని బాండ్లుకొనడానికి ఇచ్చారు.

పెల్కొండ కేసు;

తారాపూర్ వాలా విడుదల

హైదరాబాదు, నవం 15

పెల్కొండ కేసులో ఫోర్జరీ ఆరోపణలపై విచారణ చేయబడిన నిజాం ఆర్థిక సలహాదారు శ్రీ సి. బి. తారాపూర్ వాలా నేడు నిర్దోషిగా తేల్చబడి విడుదల కావించబడారు.

జరవ నగర మేజిస్ట్రేట్ శ్రీ బి. రమణారెడ్డి పెల్కొండ కేసును విచారించి శ్రీ తారాపూర్ వాలాకు ఏడాది శిక్ష, రెండు రూపాయల జరిమానా విధించారు. ఆయనతోపాటు ముద్దాయిగా విచారించబడిన ప్రభుత్వ మాజీ ఆర్థిక కార్యదర్శి శ్రీ దామోదరరెడ్డి విడుదల కావించబడ్డారు. ఈ తీర్పుపై శ్రీ తారాపూర్ వాలా అపీలు చేసుకోగా ఫస్టు అడిషనల్ సిటీ సెషన్ జడ్జి శ్రీ సి. గురుమూర్తి నేడు తీర్పునిస్తూ శ్రీ తారాపూర్ వాలాను నిర్దోషిగా విడుదల చేశారు.

1954 లో మునుపటి హైదరాబాదు ప్రభుత్వ హయాంలో ప్రభుత్వానికి గల్జ 28700 పెల్కొండ పేర్లను మార్కెటురేటు రు. 27 ఉన్నప్పటికీ రు 10 కే నిజాం నవాబుకు విక్రయించడంద్వారా శ్రీ తారాపూర్ వాలా, నాటి ఆర్థిక కార్యదర్శి శ్రీ దామోదరరెడ్డి కుట్ర జరిపినట్లు ప్రాసిక్యూషన్ వారు కేసు పెట్టిఉన్నారు.

1964-65 లో గోధుమ ఉత్పత్తి

న్యూఢిల్లీ, నవం 15

1964-65 లో భారత దేశమందు గోధుమల ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకన్నా కొద్ది ఎక్కువగా ఉన్నది. ఈ కాలములో విదేశాలనుండి చేసుకున్న గోధుమ దిగుమతులు ఇందులో సగము ఉన్నాయి.

నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆహార మంత్రి ఈ సమాచారాన్ని ఇచ్చారు.

ఇండో-పాక్ యుద్ధంలో [illegible] సమరం సాగించి వీరమరణం పొంది అత్యున్నత ప్రశంసగా పరమ వీరచక్ర అపూర్వకృతి పాత్రుడైన హైదరాబాద్ వీరుడు లెఫ్టినెంట్ కర్నల్ ఎ.బి. తారాపూర్ (వివరిగురించిన వ్యాసం నిన్నటి పత్రికలో ప్రచురితమైంది.)

చక్కెరకంట్రోల్ రద్దుకు కేంద్రం పరిశీలన

వనస్పతికి రంగు కలపడం సాధ్యంకాదని శాస్త్రజ్ఞుల కమిటీ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 15

చక్కెరపై కంట్రోలును తొలగించే అంశాన్ని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో ఆహార శాఖ డిప్యూటీమంత్రి శ్రీ డి. ఆర్. చ్యవన్ వెల్లడించారు.

కంట్రోలు తొలగించినతర్వాత ఖండసారి మిల్లులను వెలకొల్పుకొనే విషయమై ప్రస్తావించి ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఖండసారి ఉత్పత్తి - చక్కెర ఉత్పత్తులమధ్య సమానత్వం వుండాలనీ, ఖండసారి ఉత్పత్తిలో చెరకు అధికంగా వృధా అవుతుందనీ చక్కెర పరిశ్రమకు కావలసిన చెరకు లభించినతర్వాతనే ఖండసారి మిల్లులకు లైసెన్సులు ఇవ్వబడతాయని చెప్పారు. మిగతా దేశాలతో పోల్చినపుడు భారతదేశంలో చెరకు ఎకరాకు ఫలసాయంతక్కువగావుందనీ, పరిశ్రమ ఖర్చు పెరిగిందనీ, తద్వారా చక్కెర ధరకూడా పెరిగిపోక తప్పలేదని డిప్యూటీమంత్రి శ్రీ డి ఆర్. చ్యవన్ తెలిపారు, మరో ప్రశ్నకు శ్రీ చ్యవన్ జవాబిస్తూ 1965 లో చక్కెర ఎగుమతిద్వారా ప్రతిటన్నుకు రు. 404 లు వస్తాయిని అంచనావేయబడిందనీ, అయితే మన చక్కెర ఉత్పత్తి టన్నుకు రు 960 లు అవుతుందని (ఇందులో ఎక్సయిజ్ సుంకం కలుపుకోలేదు) చెప్పారు. ఈ సంవత్సరము 2 70 లక్షల టన్నుల చక్కెరను విదేశాలకు పంపిస్తున్నారు.

ఈ ఎగుమతులవల్ల 11 కోట్లరూపాల విదేశీ మారకద్రవ్యం వస్తుంది. ఇక సబ్సిడీలమొత్తం 17 కోట్లు అవుతుంది.

వనస్పతికి రంగు

వనస్పతి నెయ్యిలో కల్తీని నిరోధించడానికి ఆ నెయ్యిలో కలుపవలసిన రంగును ఇంతవరకు శాస్త్రజ్ఞులకమిటీ కనిపెట్టలేకపోయిందని తెలుస్తున్నది. వనస్పతిలో కలుపవలసిన రంగును, కనిపెట్టడానికి ఆహార - వ్యవసాయ మంత్రిత్వశాఖ 5 ఏళ్ళ క్రితం శాస్త్రజ్ఞుల కమిటీ నొకదానిని నియమించింది.

వనస్పతిలో రంగును కలపడం ఆచరణీయం-అభిలషణీయం కాదని, కల్తీని నిరోధించే చట్టాన్ని మరింత కట్టుదిట్టంచేసి అగ్‌మార్క్ సీలు ద్వారా ఆ పనిని సాధించవచ్చునని కమిటీ అభిప్రాయపడింది.

ఆహార రంగంలో విజయాన్ని సాధించాలి

రైతులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్బోధ

ధీర్, నవంబరు 15

ఆహార రంగములో విజయాన్ని సాధించడానికి ఎట్టి త్యాగాలైనా చేయడానికి ప్రజలు సన్నద్ధముగా ఉండాలని మహారాష్ట్ర మంత్రి వి. పి. నాయక్ కోరారు.

నిన్న ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ రైతులు కష్టించి పని చేసి బాగా పండించాలని వారికి ప్రభుత్వము అవసర సౌకర్యాల కల్పిస్తున్నదని వానిని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

ఈ సమావేశములో బంగారు బాండ్లలో 120 గ్రాముల బంగారము పెట్టుబడి పెట్టవైనది. రూ. 21 లక్షలతో పూర్తి చేసిన ధీర్ పట్టణ మంచినీటి సరఫరా స్కీము తొలిదశకు ప్రారంభము చేశారు గూడా.

వ్యవసాయోత్పత్తి పౌర రక్షణలో శిక్షణ

జిల్లాకు ఒకొక్క దానిలో ఐదుగురి చొప్పున

హైదరాబాదు, నవం 15

పౌర రక్షణలోను వ్యవసాయ ఉత్పత్తిలోను ఒకొక్కదానికి జిల్లాకు ఐదుగురేసి చొప్పున శిక్షణను ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించింది.

గ్రామ నాయకత్వాన్ని అభివృద్ధి పరచడానికి మండలి ఉప కమిటీ చేసిన సిఫారసు దృష్ట్యా ఈ నిర్ణయము తీసుకోబడింది.

ఇందులో తొలిబట్టకు డిసెంబరు 14 నుండి మూడువారాల శిక్షణ ఇవ్వబడుతుంది. వీరు వెళ్ళి తమ తమ జిల్లాలలో యువకులకు ఇట్టి శిక్షణను ఇస్తారు ఈబృందానికి జిల్లాపరిషత్తు చైర్‌మన్ మరి [illegible] కలెక్టర్లు సెలక్టు చేస్తారు.

ఉప్పల్ వద్ద గ్రామీణ పారిశ్రామిక క్షేత్రం

గ్రామస్థులచే 19 ఎకరాలకు పైగా భూమి విరాళం

కరీంనగర్, నవం 15

హుజూరాబాదు పంచాయతీ సమితికి చెందిన ఉప్పల్ గ్రామం వద్ద గ్రామీణ పారిశ్రామిక క్షేత్రంఏర్పాటు నకుగాను 19 ఎకరాల 18 గుంటల భూమి నిర్ధారించబడింది.

ఈ భూమి విలువ 8 లక్షలుంటుంది. ఈ భూమి యావత్తూ ఉప్పల్ గ్రామస్థులు విరాళంగా ఇచ్చారు.

ఈపారిశ్రామిక క్షేత్రంలో చిన్న తరహా పరిశ్రమలకు చెందిన 20 యూనిట్లు స్థాపించబడగలవని తెలుస్తున్నది.

వేద పండితులు శ్రీ మలాది గణపతి శాస్త్రి కాలధర్మం

హైదరాబాదు, నవం 15

తూర్పుగోదావరిజిల్లా కరివయపల్లి గ్రామస్థులు విఖ్యాత వేదశాస్త్ర పండితులు పౌరాణికులునైన శ్రీ మల్లాది గణపతిశాస్త్రి ఈనెల 13న కాలధర్మం చెందారు.

బొంబాయి ప్రధాన న్యాయమూర్తి ఆరోగ్య స్థితి

బొంబాయి, నవంబర్ 15

గతవారం రోడ్డుప్రమాదానికిగురై ఆస్పత్రిలో చేర్చబడిన బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హెచ్. కె. చైతానికి నేటి ఉదయము 7-15 గంటల వరకు తెలివి రాలేదు. దక్షిణ బాంబేలోని మెరిన్ డ్రైవ్‌లో జాహ్నవిలో ఉండగా చైతానిని గత రాత్రి కారు ఢీకొన్నది. 61 సంవత్సరాల వయస్సుగల వీరికి కాళ్ళకు చేతులకు గాయాలు తగిలాయి. కారు డ్రైవరు మరియు ఆ కారులో గలవారు అరెస్టు చేయబడినారు.

ఉత్పత్తిని యుద్ధప్రాతిపదికపై పెంచాలి

కేంద్ర హోంమంత్రి నందా అభ్యర్థన

లుధియానా, నవం 15

యుద్ధప్రాతిపదికపై దేశంలో ఉత్పత్తిని పెంచనిది మన స్వాతంత్ర్యం అసంపూర్తిగానే ఉండిపోగలదని కేంద్ర హోంమంత్రి జి.ఎల్. నందా పేర్కొన్నారు.

లుధియానా ఇంప్రూవ్‌మెంటు ట్రస్టురు. 4లక్షలతోనిర్మించిన జవహర్ మార్కెట్ కు నందా ప్రారంభోత్సవం చేశారు.

బ్లాక్‌మార్కెటింగ్ మరియు కల్తీ చేసే నేటి అత్యయిక పరిస్థితిని ఆధికలాభార్జనకు వాడిజీవర్గాలు వాడుకోరాదని హోంమంత్రి నందా విజ్ఞప్తి చేశారు.

నెహ్రూ మన జాతికి చేసిన సేవల ప్రస్తుతించారు. దేశ పారిశ్రామికాభివృద్ధికి నెహ్రూవేసిన పునాదులే నేడు మనను ఈస్థితిలో ఉంచాయని ఇటీవలి పాకిస్తాన్ దురాక్రమణను విజయవంతముగా మనం ఎదుర్కొనేలా చేశాయన్నారు. ఆత్మవిశ్వాసం పనికిరాదని శత్రువు మళ్ళీ ఏదయినా ఇబ్బందిని కల్పించ సాహసిస్తే గట్టిదెబ్బ తీయడానికి ప్రజలు సంసిద్ధముగా ఉండాలని శ్రీనందా కోరారు.

[illegible] ....×

మద్రాసు హోటళ్లు సోమవారం సాయింత్రం మూసివేత

విమానాల్లో ప్రయాణీకులకు కూడా ఏకభుక్తం

మద్రాసు, నవం 15

ప్రతి సోమవారమూ ఒక పూట భోజనం మానవలసిందని ప్రధాని జారీచేసిన విజ్ఞప్తిని పాటిస్తూ మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీభక్తవత్సలం సూచన ప్రకారం నేడు మద్రాసులోని హోటళ్ళన్నీ సాయింత్రం 8 గంటలనుండి మూసివేయబడ్డాయి. విద్యార్థులు కూడా ప్రధాని విజ్ఞప్తిని పాటిస్తున్నందున కాలేజీలు, పాఠశాలలు చెందిన హాస్టళ్ళలో వంటశాలలుకూడా ఈ సాయింత్రం పనిచేయలేదు.

భారత విమాన సంస్థ తీసుకున్న నిర్ణయం ప్రకారం సోమవారం రాత్రిళ్ళు విమానాల్లో ప్రయాణీకులకు లియ్యం గోధుమలు మున్నగువాటితో తయారయ్యే భోజన పదార్థాలేమీ ఇవ్వబడవు.

విదేశాంగ నీతిలో మార్పుండదు

లోకసభలో సర్దార్ స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవం 15

అలీన విధానం, శాంతియుత సహజీవనం ప్రాతిపదికగల భారత విదేశాంగ విధానంలో మౌలికమైన మార్పు ఏమీ ఉండబోదని ఈ వేళ లోకసభలో విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ తెలియజేశారు.

వలస రాజ్య విధానం రద్దుకావాలన్నటువంటి ప్రధాన సమస్యల పట్లకూడా భారతదేశం ఇన్నాళ్ళు అమలు జరిపిస్తున్న పద్ధతి మారబోదని సర్దార్ స్వర్ణసింగ్ స్పష్టపరిచారు.

అంతర్జాతీయ వ్యవహారాల పై నేడు లోకసభలో రెండుదినాల చర్చను ప్రారంభిస్తూ సర్దార్ స్వర్ణసింగ్ రొడేషియాలోను, ఏడెన్‌లోను స్వాతంత్ర్యోద్యమాలకు భారతదేశపు పానుభూతి, మద్దతును సువ్యక్తం చేశారు. రొడేషియాలో సంఘటనలు అఫికా శాంతికేశాక ప్రపంచానికే ప్రమాదకరం కావచ్చునని ఆయన పేర్కొన్నారు. వలసల్ని నిలుపుకోడానికి తుది ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఏడెన్‌లో సెప్టెంబరు 25 న బ్రిటిష్ ప్రభుత్వం రాజ్యాంగం రద్దును అనంతరం జరిగిన సంఘర్షణలు భారతీయుల ఆస్తి నష్టాలు గురించి కూడా సర్దార్ స్వర్ణసింగ్ వివరించారు.

ముఖ్యమంత్రి శ్రీభక్తవత్సలం సూచన ప్రకారం నేడు మద్రాసులోని హోటళ్ళన్నీ సాయింత్రం 8 గంటలనుండి మూసివేయబడ్డాయి. విద్యార్థులు కూడా ప్రధాని విజ్ఞప్తిని పాటిస్తున్నందున కాలేజీలు, పాఠశాలలు చెందిన హాస్టళ్ళలో వంటశాలలుకూడా ఈ సాయింత్రం పనిచేయలేదు.

భారత విమాన సంస్థ తీసుకున్న నిర్ణయం ప్రకారం సోమవారం రాత్రిళ్ళు విమానాల్లో ప్రయాణీకులకు లియ్యం గోధుమలు మున్నగువాటితో తయారయ్యే భోజన పదార్థాలేమీ ఇవ్వబడవు.

రక్షణ రంగంలో పరాయిసహాయంపైనే ఆధార పడరాదని అయూబ్ కనువిప్పు

న్యూఢిల్లీ, నవంబర్ 15

రక్షణ ఉత్పత్తులకు సంబంధించిన వ్యవహారాలన్నీ నిర్వహిస్తూ దేశములోని శక్తి యుక్తులను, సామగ్రిని రక్షణకు వినియోగపరిచేందుకుగాను పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ప్రత్యేక వ్యవస్థ నేర్పాటుచేసుకున్నట్లు ఈవేళ పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ వెల్లడించాడు.

ఈతరులనుండికూడా పాకిస్తాన్ హాయం స్వీకరిస్తుందిగాని పరాయి సహాయంమీద ఆధారపడి ఉండడంలో గల ప్రమాదంనుండి పాకిస్తాన్ బయట పడాల్సి ఉంటుందనికూడా అయూబ్ ఖాన్ అన్నట్లు పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ రక్షణరంగంలో స్వయం సమృద్ధిని గురించిన ఈ సూక్తులు వర్ణించినట్లు తెలుస్తుంది.

విశాఖలో 5 వ ఉక్కు కర్మాగార నిర్మాణం-స్థిరీకరణ సూచనలు

జాతీయ లోహ పరిశోధకుల దినోత్సవములో రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవం 15

రాష్ట్ర ఆర్థిక పరిశ్రమల శాఖా మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి, ఆంగ్లో-అమెరికన్ నిపుణ బృందము 5వఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్నంలోనిర్మించాలని చేసిన సిఫార్సును కేంద్ర ప్రభుత్వము ఆమోదించుటకు తీర్మానించినట్లుగా సూచాయగా వ్యక్తపరిచారు.

5 వ ఉక్కు కర్మాగారస్థాపన విషయము కేంద్ర ప్రభుత్వము ఇంకావరిశీలిస్తున్నది. అని యిటీవల వెలువడిన వార్తలు తత్సంబంధగా పర్వడిన మన స్తాపాలు కొందరు ప్రతికా విలేఖరులు ప్రచురించిన సందిగ్ధమైన వార్తల వల్ల కలిగాయని మంత్రి అన్నారు

అవరిశుభ్రమైన తుత్తి నాగాన్ని పరిశుభ్రపరచు యంత్రముకూడా విశాఖపట్నంలో నేర్పరిచబడుతుందనిమంత్రి అన్నారు.

ఇంజనీర్లసంఘ కార్యాలయఆవరణయందు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ హైదరాబాద్ శాఖ ఏర్పాటు చేసిన జాతీయ లోహపరిశోధకుల దినోత్సవంలో మాట్లాడుతూ డా॥ రెడ్డి పై విధంగా తెలిపారు.

మనకు స్వాతంత్ర్యము చేకూరి 18 సంవత్సరాలయినప్పటికీప్రజలలోమానసిక ఆదేశనమువలన ఇంతవరకుమనము పలాటి అభ్యుదయాన్ని పొందలేకపోయాము. కాని ఇటీవలి పాకిస్తాన్‌తో సంఘర్షణ మనలనుమేల్కొలిపి మనలో ఒక విధమైన చైతన్యాన్ని రేకెత్తించి, దేశ సమైక్యతకు దారి చూపిందని ఆయన అన్నారు.

పాకిస్తాన్ సంఘర్షణ విషయములో మనము తీసికొన్న చర్యను ప్రపంచము అంతా హర్షించింది. పైగా దీనిరీత్యా మనదేశ ప్రజకు ఒక విధమైన పేరు ప్రఖ్యాతులు కూడా చేకూరాయి దీని వలన కలిగిన మరియొక పరిణామమే మనగా మన బాధ్యతలు కూడా ఎక్కువైనాయి. ఇతర దేశాలసహాయముపై మనము ఆధారపడకూడదు. దేశంలో ఎక్కువ సాంకేతిక నిపుణులను తయారు చేసి పారిశ్రామికంగా ఇతర దేశాలతో సమానముగా ముందుంజ వేయాలని ఆహార విషయంగా స్వయం సమృద్ధులు కావాలని ఆయన ఉద్బోధించారు.

లోహ పరిశోధకులు లోహములు విరివిగా దొరకు ఆంధ్రప్రదేశ్‌లో అనేక పరిశ్రమలు నిర్మించుకృషిలో నిమగ్నులయినారని వినుటకు తాను సంతసిస్తున్నానని ఆయన అన్నారు ఈ రాష్ట్రములో అభ్రకం విరివిగా దొరుకుతున్నది. కాని దానిని ద్వితీయ విధానములు అంత తృప్తికరముగా లేవని, ఆస్‌బెస్టాస్ కూడా మన రాష్ట్రములో విరివిగా లభ్యమౌతుందని ఇది అనేక అనుబంధ పరిశ్రమలు తెలకొల్పుటకు ఉపయోగపడునని ఆయన విశదీకరించారు.

(చివరిపేజీ చూడుడు)

ఎర్నాకులాంకికాంగ్రెస్ అధ్యక్షుని రాక

ఎర్నాకులం, నవం 15

కేరళలో నాల్గు రోజుల పర్యటనకై కాంగ్రెస్ అధ్యక్షులు కె. కామరాజ్ ఇక్కడికి వచ్చారు.

ప్రతికావిలేఖరులతో మాట్లాడుతూ తాను రాకకు ప్రత్యేక ప్రాముఖ్యంఏమీ లేదన్నారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 1967 కన్నా ముందుగా కేరళ శాసన సభకు ఎన్నికలు జరిగేది లేనిదీ తాము చెప్పలేమన్నారు ఇక్కడి శాఖ కాంగ్రెసు వర్గాలలో ఐక్యతా సాధనకు తాము ప్రయత్నించేది లేదని స్థానిక పరిస్థితులు పరిశీలించిన తర్వాతనే చెప్పగలమన్నారు.



కేంద్రరక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నగరానికి వచ్చినప్పటి చిత్రాలు: (1) బేగంపేట విమానాశ్రయంలో రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి స్వాగతమిచ్చారు. (2) ఆర్టిలరీ కేంద్రంలో శ్రీ చ్యవన్‌తో బ్రిగేడియర్ జి. ఎం. సయీద్. (3) ఆంధ్ర యువతీమండలి ఆవరణలో రక్షణ ప్రదర్శనకు శ్రీ చ్యవన్ హాజరైనారు (4) మహిళాశాఖాధికారులతో బహిరంగసభలో శ్రీ చ్యవన్ ప్రసంగిస్తారు.

అసహజమైన దేశ విభజనను రూపుమాపాలి

ఆర్.ఎస్.ఎస్. నాయకుడు శ్రీ గోల్వాల్కరు అభిప్రాయం

న్యూఢిల్లీ, నవం 15

కేవలం శత్రువు యొక్క పోరాట శక్తిని ధ్వంసంచేస్తే చాలదని అసహజముగా చేయబడిన దేశవిభజనను రూపుమాపి మొత్తం దేశాన్ని ఏకం చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం నాయకుడు శ్రీ ఎం.ఎస్ గోల్వాల్కర్ ఇక్కడ ఉద్ఘాటించారు.

ఎర్రకోటముందు జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ దేశ విభజనకు పూర్వము కూడా తాము రాజకీయ సమస్యల పరిష్కారానికి మతాన్ని ప్రాతిపదికగా తీసుకొనరాదని సూచించామన్నారు.

మనం దేశములోని అన్నివర్గాల ప్రజలు కుల మత స్వార్థచింతనలమాని మాతృదేశానికి విశ్వాసపాత్రంగా ఉండవలసి వస్తే పాకిస్తానుల ప్రసక్తి మనకు ఉండగలదని శ్రీ గోల్వాల్కర్ అన్నారు. విదేశీ సహాయంపై ఆధారపడడాన్ని మానివేయాలని అన్నిరంగాలలో స్వయం సమృద్ధతను సాధించాలని వీరు కోరారు.

జూలపల్లి హయ్యర్ యెలమెంటరీ స్కూలు

"నూతన ఏడవగ్రేడు ప్రారంభోత్సవం"

పర్గి, నవం 15

పర్గిబ్లాక్‌లోని జూలపల్లి గ్రామములో హయ్యర్ యెలమెంటరీస్కూలు నందు ఈమధ్య శ్రీ కె. జగన్మోహన్ రెడ్డి పర్గిబ్లాక్ అధ్యక్షులవారి నూతన ఏడవ గ్రేడు ప్రారంభోత్సవం చేయబడినది. తరువాత 5 గంటలకు పాఠశాల ఆవరణలో పర్గిబ్లాక్ అధ్యక్షులవారి అధ్యక్షతమున బహిరంగ సభ జరుపబడినది. శ్రీ తిప్పయ్య ప్రధానోపాధ్యాయులచే పాఠశాల రిపోర్టు చదివి వినిపింపబడినది. శ్రీ ఎస్. కిష్టారెడ్డి సర్పంచ్ గారు సన్మాన పత్రమును సమర్పించిరి. పాఠశాల అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తోడ్పడినందుకు అధ్యక్షులవారికి సదాకృతజ్ఞతాభివందనములు తెలిపిరి. శ్రీ ఎస్.ఇ.ఓ.గారు ప్రజలు బాలురు విజ్ఞానవంతులై విద్యనభ్యసించుటకు బాలురను అధిక సంఖ్యలో పాఠశాలలకు పంపవలెన బీదబాలురకు హరిజనులకు వస్త్రములు పుస్తకములు, ఉచితముగా ప్రభుత్వము నుండి సహాయము చేయుదుమని ప్రజలకు ఉద్బోధించిరి. శ్రీ బాలిష్టప్ప సహఉపాధ్యాయుల కృతజ్ఞతలచే జాతీయ గీతంతో సభ ముగింపబడినది. రాత్రి డ్రామాలు జరుపబడినవి- డ్రామా శ్రీ బాలిష్టప్ప. శ్రీ ఎమ్ జి. రాజుగారి దర్శకత్వంలో సాంఘిక డ్రామా ప్రదర్శించబడినది నేడు ఆటల పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు శ్రీ కె జగన్మోహన్ రెడ్డిగారిచే పంచబడినవి. వందలాది ప్రజలు గుమిగూడిన ఈ సమావేశమున పర్గిబ్లాక్ అధ్యక్షులు శ్రీ కె. జగన్మోహన్ రెడ్డి అధ్యక్షోపన్యాసముఇస్తూ ప్రజలు నేట అత్యవసర పరిస్థితులలో అధికపంటలుపండించి స్వయతతోఉండి గ్రామాభివృద్ధికి, దేశ అభివృద్ధికి రైతులు పాటుపడి అధిక పంటలు పండించవలెనని ఉపన్యసించిరి. శ్రీ జి వీర్ సంగప్ప సహ ఉపాధ్యాయుల కృతజ్ఞతలచే జాతీయ గీతంతో డ్రామా ముగియబడినది.

కరీంనగరంలో జాతీయ పొదుపు ఉద్యమం

(మా విలేఖరి)

కరీంనగర్, నవం 15

కరీంనగరం బహుళార్థసాధకోన్నత పాఠశాల ఆవరణలో జాతీయ చిన్న మొత్తాల పొదుపు ప్రచారఉద్యమానికి ప్రారంభోత్సవసందర్భమున బహిరంగ సభ జరిగింది. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యం ఎస్. భార్గవ ఈసభకు అధ్యక్షత వహించిరి. జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి మరియు జిల్లాచిన్న మొత్తముల పొదుపు అర్బనైజర్ సభలో మాట్లాడుతూ నేటి అత్యవసర పరిస్థితి దృష్ట్యా ప్రజలలో పొదుపును అలవరచటం ఎంతేని అవసరం అని అన్నారు. శ్రీ భార్గవ మాట్లాడుతూ సమావేశములోనున్న ప్రతి వొక్కరు గూడ జాతీయ అత్యవసర పరిస్థితిలో జిల్లా అభివృద్ధికై ఈ సమయములో ముఖ్య పాత్రవహించి సాయపడుటలో పాటుపడాలని అన్నారు కరీంనగర్ తాలూకా తహసీల్ దారు శ్రీ, భాస్కరరావు కృతజ్ఞతాభివందనములతో కార్యక్రమము సమాప్తమైంది, తరువాత పొదుపు ఉద్యమాన్ని గురించిన ఫిలిమ్ ప్రదర్శించబడినది.

పాకిస్తాను గిడుగుల సేవలని చేతి బాంబు

శ్రీనగర్, నవం 15

శ్రీనగర్ వీధులలో బాంబోట పాకిస్తాను ఆక్రమిత ఫ్యాక్టరీ గిడుగుల పేర్లని వ్రాతబాంబు కట్టి పోలీస్ స్టేషన్ దగ్గర పారేశారు ఈ దర్శగా ఆర్థనేదీ జరుగలేదు.

చాంద్ర విశ్వావసు సం
కార్తిక కృష్ణ అష్టమి
రా 6-20 ఆశ్లేష ఉ 7-11
ఉపరి మఘ తె 5-48
రావ 6-30 మొ: 8-0 వరకు
(శాలివాహనశకము: 25-8-1887)
16-11-1965 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

16నవంబరు 1965 మంగళవారం

సరిహద్దులలో ఉద్రిక్తత

—o—

మన సరిహద్దులలో ఉద్రిక్తత యథాతథంగా కొనసాగుచున్నట్లు రెండురోజుల నుండి అందుచున్న వార్తలవలన స్పష్టమగుచున్నది. ఉత్తర సరిహద్దులలో కమ్యూనిస్టు చైనా కవ్వింపు చర్యలు, కాల్పులు యథారీతిగా కొనసాగుచున్నవి; రెండు రోజుల క్రిందట డోంగ్ ఖూయిలా ప్రాంతంలో మన గస్తీ కేంద్రాల మీద కమ్యూనిస్టు చైనా సైనికులు కావలెనని కవ్వించడానికి కాల్పులు జరిపినారు. సిక్కిం సరిహద్దులోని చుంబీ లోయలో కమ్యూనిస్టు చైనా సైనిక కేంద్రీకరణము అన్ని వేళలా మనకు ప్రమాదకరమైనదే. ఇక పాకిస్తాన్ సంగతి చెప్పనక్కర లేదు; భారత – పాకిస్తాన్ సరిహద్దుల మీద నిజంగా కాల్పుల విరమణ జరిగినదా అన్నది సందేహాస్పదమైన విషయము; పాకిస్తాన్ యే రోజు గూడా కాల్పులను విరమించలేదు. ఖద్రీతాండలి చేసిన కాల్పుల విరమణ తీర్మానము కేవలము కాగితాల మీదనే మిగిలియున్నదన్నచో అతిశయోక్తి కాదు. ఇటీవలి సంఘర్షణల తరువాత సెప్టెంబరు 23 వ తేదీ నుండి ఖద్రీతా మండలి చేసిన యుద్ధ విరమణ తీర్మానము అక్షరాలా అమలు కావలసియుండెను. కాని యీ తేదీ తరువాత నుండి నేటివరకు ఈన్ని నూర్లసార్లు పాకిస్తాన్ కాల్పులు జరిపినట్లు, యుద్ధ విరమణ తీర్మానాన్ని అతిక్రమించినట్లు మన దగ్గర సాక్ష్యమున్నది.

ఈ నెల 11, 12 తేదీలయందు జమ్మూలోని టిత్వాల్, పూంచ్ సెక్టర్లలో మన స్థావరాల మీద పాకిస్తానీ సైనికులు మెషిన్ గన్లతో కాల్పులు జరిపినట్లు వార్తలు ప్రకటితమైనవి జమ్మూలోని టిత్వాల్, పూంచ్ సెక్టర్లలో నేగాక మెంధార్ సెక్టరులో గూడా అదే రోజు పాకిస్తాన్ సైనికులు మన కేంద్రాల మీద కాల్పులు జరిపినారు. ఆకునూరు సెక్టరులోని జారియన్ ప్రాంతం నుండి మొదలు పెట్టుకొని హాజీపీర్ కనుమ సమీప ప్రాంతంలో, డోగ్రాయి-బర్కి ప్రాంతంలో, రాజస్థాన్ సెక్టరులో పాకిస్తాన్ సైనికులు కందకాలను త్రవ్వి యుద్ధ ప్రయత్నాలను చేయుచున్నట్లు మనకు వార్తలు అందుచున్నవి. లాహోరు సెక్టరులోని ఇచ్ఛోగిల్ కాలువ ప్రాంతంలో గూడా మొన్న రెండురోజులు పాక్ సైనికులు కాల్పులు జరిపినారు. జమ్మూ-కాశ్మీరు నుండి రాజస్థాన్, గుజరాత్‌ల వరకు గల సరిహద్దుల మీద పాకిస్తాన్ జరుపుచున్న యుద్ధచర్యలు తీవ్రమైనవి, యివి కేవలము చిన్న తరహా కవ్వింపు చర్యలు గాక రానున్న పెద్ద ప్రమాదాన్ని సూచించుచున్నవి.

జయపూర్ లో పత్రికా సంపాదకులతో మాట్లాడుచు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా యిదే అభిప్రాయాన్ని వ్యక్తపరచినారు. రాజస్థాన్‌లోని ఒకటి రెండు స్థానాలలో పాకిస్తాన్ పెద్ద యెత్తున దాడి జరుపగలదని తాను భయపడుచున్నట్లు శ్రీ సుఖాడియా తెలిపినారు. పాకిస్తాన్ తన బలాన్ని పెంపొందించుకుంటున్నట్లు, తన్ని ప్రాంతాలలో టాంకులనుగూడా మోహరింపచేసినట్లు రాజస్థాన్ ముఖ్యమంత్రి వెల్లడించినారు. మొత్తానికి పాకిస్తాన్ దురహంకారము, యుద్ధోన్మాదము తగ్గిన సూచనలు కనుపించడము లేదు; క్రొత్త దురాక్రమణలకొరకు పాకిస్తాన్ ప్రయత్నాలు జరుపుచున్నది. అయితే యీ సారి పాకిస్తాన్ కు యిదివరకంటె రెట్టింపు శృంగభంగము జరుగక తప్పదు. రెండురోజుల క్రిందట హైదరాబాద్‌లో మాట్లాడుచు రక్షణ మంత్రి శ్రీ చవాన్ ఉద్ఘాటించినట్లు పాకిస్తాన్, చైనాలే కాదు ప్రపంచంలోని యే శక్తి బల ప్రయోగంతో మనను లొంగదీయజాలదు.

నల్లగొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో క్షామమువచ్చేపరిస్థితులు

తిండిగింజలు చౌకధర కు లభించక మధ్యతరగతి, శ్రమజీవుల ఇక్కట్లు

భువనగిరి, నవంబరు 15

నల్లగొండ జిల్లాలోని కొన్ని తాలూకాప్రాంతాలలో అనావృష్టి వల్ల భువనగిరి, రామన్నపేట, సూర్యాపేట, దేవరకొండ, హుజూరు నగరు, మిర్యాలగూడెం, నల్లగొండ తాలూకాలలో వేప వేరుశనగ, శనగలు, నువ్వులు, కందులు, ఆముదాలు, ఖుష్కి భూములలో వేసిన వైర్లు పూర్తిగా పోయినవి, కొన్ని చెర్వుల క్రింద సాగు జరుపుచున్న సుమారు లక్ష ఎకరాలలో నాట్లుకూడా వదలని స్థితి కలిగింది. ప్రజలతో ఒక విధమైన భీతి, అతిఘోరమైన కాటక పరిస్థితి ఏర్పడే సూచనలు కలుగవచ్చునని రైతాంగము భావించుచున్నారు.

మధ్య తరగతి ప్రజల మనుగడ దుర్భరముగా తయారైంది ఇటువంటి సందర్భాలలో ప్రభుత్వము అమలు జరుపుతున్న కరువు నివారణ పథకాల క్రింద శ్రమజీవులకు పనులు కల్పించడము, చిన్నకారు రైతాంగమునకు శిస్తూ, లెవిగల్ల మాఫీ, రైతులకు ఇచ్చిన ఋణముల వసూళ్ళు నిలుపుదలవంటి పరిమితముగా కొన్ని వర్గాలకు మాత్రమే చెందగల పనులుగాక స్థానికాధికారులు విచక్షణపై అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు క్రమబద్ధమైన పథకముక్రింద ప్రభుత్వము సహాయము అందజేయాలి.

ఈ పరిస్థితిని పురస్కరించుకొని వర్తకులు పెద్ద భూస్వాములు ఆహార ధాన్యములను దాచి సర్కులు లేవనిబుకాయించుచు వందలబస్తాల బియ్యం బ్లాకు మార్కెటులో 70-80-100 రూపాయలవరకువిక్రయించుచున్నారు ఇట్టి వర్తకుల, భూస్వాములవద్ద ఉన్న నిల్వలను ప్రభుత్వము వెంటనే బయటికి తీసి ప్రజలకు తిండిగింజల కొరత చౌకడిపోలద్వారా తీర్చే ఏర్పాట్లు చేయవలయును.

ప్రజలతో సాన్నిహిత్యానికి నగర కాంగ్రెస్ కార్యక్రమం

హైదరాబాద్, నవం 14

నగర కాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన "ప్రజా సమూహంతో పరిచయం" అను ఒక కార్యక్రమానికి ఈ నెల 21 తేదీ ఉదయం 11 గంటలకు సుల్తాన్ బజార్‌లో వై.యం.సి.ఎ. సర్కిలులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారు.

నగర కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘం వారి తీర్మానాన్ని అనుసరించి ఈ కార్యక్రమము నిర్వహింపబడుతుంది. ప్రజలకు దగ్గరవుడుచైతన్యం పెంపొందించుటలో, అవసరమైన సమస్యల పరిష్కారమునకు పాటుపడుటకు ప్రజలకు తెలియజేయుటకు ఈ కార్యక్రమము ఉపయోగపడగలదని నమ్మి ఈ కార్యక్రమము చేపట్టినట్లు తెలియజేసినారు.

అంతర్జాతీయ ఉపగ్రహ వార్తా ప్రసార సంస్థ

విదేశాలతో కమ్యూనికేషన్ సౌకర్యాల శీఘ్ర అభివృద్ధి

న్యూఢిల్లీ, నవం 15

ఉపగ్రహ వార్తా ప్రసార ప్రపంచ సంస్థ ద్వారా పని చేసే భూ కేంద్ర నిర్మాణం 1967 నాటికి పూర్తి కావడంతో భారత దేశానికి ఇతర అనేక దేశాలకూ మధ్య అత్యంత ఆధునిక పద్ధతిలో టెలిఫోను సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. ఈసంస్థలో సభ్యత్వం సంపాదించాలని భారత ప్రభుత్వం ఇంతకు పూర్వమే నిర్ణయించింది. ఇటువంటి ఉపగ్రహం అంతరిక్షంలో ప్రయోగాత్మక ప్రాతిపదికపై 1963 జూలై 10 వ తేదీన నెలకొల్పడం జరిగింది ఆతర్వాత ప్రయోగాత్మకంగా మరికొన్ని కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించడం కూడా జరిగింది. ఈ ప్రయోగాల ఫలితంగా 1965 ఏప్రిల్‌లో అంతరిక్షంలో భూమినుంచి 22,000 మైళ్ళ దూరంలో ఈఉపగ్రహం నెలకొల్పడానికి వీలయ్యింది. ఇందులో 240 టెలిఫోను సర్క్యూట్లు ఏర్పాటు చేయవచ్చును.

ప్రస్తుతం భూమిలోపల కేబుళ్ళు నిర్మించడంద్వారా వివిధ దేశాల మధ్య టెలి కమ్యూనికేషను సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఉపగ్రహ వార్తా సంస్థ పని ప్రారంభించిన నాడు అత్యంత కష్టసాధ్యమైన ఈ పాతపద్ధతికి స్వస్తి చెప్పవచ్చును.

విదేశీ టెలికమ్యూనికేషను వ్యవస్థను 1947 జనవరి 1 వ తేదీన జాతీయం చెయ్యడం జరిగింది-గత 8 సంవత్సరాలలో ఈ సంస్థ శీఘ్రముగా అభివృద్ధి సాధించింది—ఎలాయెకి టెలికమ్యూనికేషను సర్క్యూట్లసంఖ్య 6 మంచి 69 కు పెరగడంతో మనదేశానికి ప్రపంచములో దాదాపు అన్ని దేశాలకూ మధ్య టెలీ కమ్యూనికేషను సౌకర్యాలు ఏర్పడ్డాయి. మనకిప్పుడు 24 దేశాలతో ఎకాయెకి రేడియో టెలిగ్రాఫ్ సౌకర్యాలూ, 26 దేశాలతో రేడియో టెలిఫోను సౌకర్యాలూ, ఎనిమిది దేశాలు అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, ఇండోనీషియా, జపాను, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండులతో రేడియో ఫోటో సౌకర్యాలు ఉన్నాయి. అత్యంత ఆధునికమైన పద్ధతులలో కమ్యూనికేషను సౌకర్యాలు కల్పించేందుకు 1960లో అంతర్జాతీయ టెలికమ్యూనికేషను వ్యవస్థ ఏర్పడింది-మొట్టమొదట మనిలాకు కేబుళ్లు చేశారు, ఆతర్వాత 1960 జూను మాసంలో లండనువరకు కేబుళ్ళు వెయ్యడం పూర్తిచేశారు-ప్రస్తుతం భారతదేశానికి 53 విదేశాలకూమధ్య ఇటువంటి కేబుళ్లు నిర్మించడంతో టెలి కమ్యూనికేషను సౌకర్యాలు ఏర్పడ్డాయి—ఈ సౌకర్యాల విస్తరణ మూలముగామనదేశంనుంచివిదేశాలకూ విదేశాలనుంచి మన దేశానికి వచ్చే టెలిగ్రాముల సంఖ్య బాగా పెరిగింది-1964-65వ సంవత్సరంలో 9,65500,000 మాటలు రేడియో టెలిగ్రాముల ద్వారా ప్రసారం చేశారు-1960-61 లో 7,76,00,000 మాటలు ఈ విధంగా ప్రసారం అయ్యాయి-అంతర్జాతీయ టెలికమ్యూనికేషను వ్యవస్థ ద్వారా వార్తలు ప్రసారం చెయ్యడానికి టెలిప్రింటర్లను 1964-65 లో 3,05,000 నిమిషాలపాటు వాడకం చెయ్యడం జరిగింది. విదేశీకమ్యూనికేషనుల వ్యవస్థ సర్వతోముఖ అభివృద్ధి సాధించింది- ఈ సంస్థకు 1950-51లో రూ 46,61,000 లు లాభంరాగా 1963-64 నాటికి లాభాలు రూ 1,27,00,000 లకు మించాయి.

తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌దళం కాల్పులు

కలకత్తా, నవం 15

బన్‌గామ్ సబ్ డివిజన్‌లోని బాగ్దా పోలీస్ స్టేషన్ క్రిందగల లోయా సరిహద్దులో తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ నిన్న భారీగా కాల్పులు జరిపారు నాడియాజిల్లాలోనినాఫర్ చంద్రపూర్ గ్రామంపై గూడా తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌దళ సైనికులు కాల్పులు జరిపారని వార్తలు అందాయి. ఈరెండు చోట్ల గూడా పశ్చిమ బెంగాల్ సరిహద్దుపోలీసులు కాల్పులుజరిపారు.

ధరూరులో మహిళాశిక్షణ శిబిరం

ధరూరు, నవంబర్ 15

గద్వాల తాలూకా ధరూరు గ్రామమునందు 10-11-1965 ఉదయము శిక్షణ శిబిరము జరిగినది. పారావరణంలో మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి శంకరమ్మగారిచే పతాకావిష్కరణ గావింపబడినది.

పుష్టిగా - ఆరోగ్యముగా యున్న పిల్లలపోషణ బాలబాలికలకు బహుమతులు శ్రీమతి శాంతామణిగారిచే బహుమతులు పంపిణీ చేయబడినవి. ప్రముఖ ప్రజాప్రతినిధులు, బహుముఖ సేవా దురంధురులైన శ్రీ డి. కె. సత్యారెడ్డి పెనిడెంట్, పంచాయతీ సమితి గద్వాలగారు దీనికి ప్రారంభోత్సవము చేశారు.

తరువాత జరిగిన బహిరంగ సమావేశమునకు శ్రీ డి కె. సత్యారెడ్డి గారు అధ్యక్షత వహించారు. "వందేమాతరం" గేయముతో సభ ప్రారంభమైనది. ప్రారంభోపన్యాసములో శ్రీ శివయ్య బి. డి. ఓ గారు, దేశాభివృద్ధి, మహిళల మహోన్నత ప్రాముఖ్యతను వివరీకరించారు. శ్రీ అబ్దుల్ జలీల్, ఇ. ఓ. (అగ్రి) శ్రీ గోపాల్ రెడ్డి ఇ. ఓ. (పంచాయత్) గారలు శ్రీలు, వ్యవసాయ గ్రామపంచాయతీల యందు వారి స్థానాన్ని విశదపరిచారు. శ్రీమతి శాంతామణి, కుమారి వైదేహి ముఖ్యసేవికలు, శ్రీమతి సిద్ధమ్మ హెల్తువిజిటరు గారలు తాము చేయవలసిన నిర్మాణాత్మక పనులను వివరించి మహిళల సహకారాన్ని అర్థించారు.

శ్రీ కొండాపురం ఉస్మాన్ గనిగారు ఉపన్యసిస్తూ స్వాతంత్ర్య సమరములో శ్రీమతి సరోజినీ నాయుడు డా॥ అనిబిసెంట్, పద్మినీసేన్ గుప్తగారల పాత్ర వివరిస్తూ స్త్రీలు రాజకీయ, సారస్వత, సాంఘిక విద్యావైజ్ఞానిక విషయములందేగాక, దేశరక్షణ కృషికి తోడుపాటిస్తూ, బంగారమునందు పాలు తగ్గిస్తూ సహోన్నత శిఖరాల నందులోవారిని ఉద్బోధించారు.

శ్రీ యం. విప్పారెడ్డి తాలూకాలో ఆపరేటివ్ డైరెక్టరుగారు విద్యావంతులైన మహిళలు, నిరక్షరాస్యులకు ఆదర్శవంతముగా మెలగాలని అన్నారు.

శ్రీ డి కె. సత్యారెడ్డిగారు తమ తుది పలుకులలో, గంభీరముగా ఉపన్యసిస్తూ జనాభాలో దాదాపు సగము వంతుగల మహిళలు తమ సంపూర్ణ సహకారాన్ని అందజేసిన, భారత ఆర్థిక పురోగతి సుసాధ్యము కాగలదన్నారు. ఝాన్సీ లక్ష్మీ బాయివలె వీరవనితలై దేశరక్షణ కృషికి తోడ్పడాలని, పంజాబ్, రాజస్థాన్, కాశ్మీరు స్త్రీల శౌర్య సాహసాలను ప్రస్తుతించి తోడ్పడ లభ్రించారు. గ్రామాభివృద్ధికి, గ్రామ పెద్దలు ఐక్యతాభావముతో, త్రికరణ శుద్ధిగా ఆచరించాలని గట్టిగా విజ్ఞప్తి చేశారు

శ్రీ ఎస్, ఇ. ఓ గారి వందన సమర్పణ తరువాత జాతీయ గేయంతో సభ ముగిసింది.

— —

కళాఖండాల వేలం ద్వారా రక్షణనిధికి రు. 12 వేలు

బొంబాయి, నవం 15

బొంబాయి ఆర్టిస్టు ఎయిడ్ సెంటర్ వారు విరాళముగా ఇచ్చిన పెయింటింగులు శిల్పచిత్రాలు శిల్పనిర్మాణం గల పాత్రలవేలంవేయడంవల్లదానివల్ల జాతీయ రక్షణనిధికి రు 12వేలు లభించాయి. ఈ కళాఖండాలు మొత్తము 81 లో 61 ని మహారాష్ట్ర గవర్నర్ సతీమణి శ్రీమతి తారా బెరియన్ వేలంవేసింది.మిగతావి రాజ్ భవన్ కళాకేంద్రంలో ఉంచి ప్రకటించబడుతవి

— ....

గుడివాడలో శ్రీ ఆచార్యరంగా 66వ జన్మదినోత్సవం

గుడివాడ, నవం 15

పామర్రు భారతీ సమితి యాధ్వర్యమున గుడివాడలో శ్రీ ఓరుగంటి సుబ్బారావుగారి భవనంలో ఆచార్య శ్రీ ఎన్. జి రంగాగారి 66వ జన్మదినోత్సవం జరిగింది. శ్రీ వేదమురామ ప్రభువుగారు సభకధ్యక్షతవహించారు విద్యార్థులు రైవప్రార్థన చేశారు

శ్రీ రంగాగారు స్వార్థత్యాగులు, సంస్కర్తలు. తమ జీవితమును ప్రజాసేవకు, దేశ సేవకు అంకితం చేశారు. కార్యదీక్షాపరులు అని అధ్యక్షులు వక్కాణించారు

శ్రీ రాజవీర బ్రహ్మకవి, ఏరుగు బ్రహ్మానందర్లు పంపిన సందేశములను భారతీ సమితి కార్యదర్శి శ్రీ ఓరుగంటి దుర్గామల్లేశ్వరరావుగారు చదివారు.

సెంట్రల్ హిందీ ఇన్‌స్టిట్యూట్ బహుమతులు

హిందీ వ్యాసరచన పోటీలో

ఆగ్రా, నవం 15

కేంద్రప్రభుత్వపు విద్యా మంత్రిత్వశాఖద్వారా స్థాపించబడిన కేంద్రీయ హిందీ సంస్థానీ, ఆగ్రా ద్వారా గత సవత్సరం వలె ఈ సంవత్సరం కూడా హిందీయేతర భాషీయులకు హిందీ వ్యాసరచన పోటీలు జరుపబడ నున్నవి. పోటీలు రెండు వర్గములలో విభాగింపబడినవి. ప్రథమ వర్గమువి పట్టభధులు (హిందీ), ద్వితీయ వర్గమువి ఇంటర్‌మీడియట్ (హిందీ)వి ఉత్తీర్ణులైనవారు మాతం పాల్గొనగల్గుదురు. ప్రథమ, ద్వితీయ వర్గపు పోటీలలో నెగ్గినవారికి వరుసగా 160,75,50, మరియు 100, 50, 30 రూపాయల ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడును. ఈ బహుమతులే గాక ప్రత్యేకవర్గం లోని ఉత్కృష్ట వ్యాసములకు భాషావారీగా విశేష బహుమతులు కూడా ఇవ్వబడును. ఈ పోటీలకు సంబంధించిన విస్తృత వివరములు నిలేశక్, కేంద్రీయ హిందీ సంస్థానీ గాంధీ నగర్, ఆగ్రా,3కు వాని పొందవచ్చును.

— —

యుద్ధంలో క్షత గాత్రులైన మరణించిన జవాన్ల కుటుంబాలకు ప్రత్యేక నిధి

విశాఖాల సేకరణకు ఆంధ్ర ప్రాంత సైన్యాధికారి బ్రిగేడియర్ సయీద్ కృష్ణ

హైదరాబాద్, నవంబరు 15

ఆంధ్ర ప్రాంతీయ సైన్యాధికారి బ్రిగేడియర్ జి. యం. సాయీద్ ప్రత్యేకించి యుద్ధంలో క్షతగాత్రులైన జవాన్లకు, మరణించిన జవాన్ల అనాథ కుటుంబాల సంరక్షణార్థము విరాళాలను పోగుచేయుటకు ప్రచారం ప్రారంభించారు.

జాతీయ రక్షణ నిధికి దీనికి సంబంధంలేదని ఈ నిధి ప్రత్యేకముగా యుద్ధంలో వికలాంగులైనందున ఆర్థిక ఆపాయము తగ్గిపోయినట్టి జవాన్లకు యుద్ధంలో ప్రాణార్పించిన జవాన్ల అనాథ కుటుంబాలకు ఆర్థిక సహాయము చేయు నిమిత్తము ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడ్డదని బ్రిగేడియర్ సయీద్ అన్నారు.

నైజామ్ ధర్మనిధి నుండి ఇటీవల బహూకరింపబడిన లక్ష రూపాయల చెక్కు, ఆంధ్రప్రదేశ్ కర్కింగ్ వర్కర్ల యూనియన్ వారిచ్చిన రు. 500 చెక్కు రెండున్నూ కాను ప్రచారము చేయుచున్న జవాన్ల కుటుంబాల సంక్షేమనిధికి బహూకరింపబడ్డాయని ఆయన అన్నారు. ఈ రెండు చెక్కులను రక్షణ మంత్రి తనకు అప్పజేశారని కూడా ఆయన తెలిపారు.

— ....

దేవరకొండ పంచాయత్ సమితి సమావేశం

దేవరకొండ, నవంబరు 15

దేవరకొండ పంచాయతీసమితి సర్వసభ్య సమావేశము ఈనెల 12వ శ్రీ గడ్డంపల్లి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆరోజు సభ్యులకు వచ్చే సిటింగ్ ఫీసు దేశరక్షణకై ఇచ్చుటకు ఏకగ్రీవముగా తీర్మానించనైనది.

× × ×

ప్రాథమిక పాఠశాల దేవరకొండ ఉపాధ్యాయుడు శ్రీ సయ్యద్ హుస్సేన్ ఒక రోజు వేతనము దేశరక్షణకై ముఖ్యమంత్రికి మనియార్డరు ద్వారా పంపారు దేశములో క్లిష్ట పరిస్థితి ఉన్నంతవరకు ఒకరోజు వేతనం రక్షణనిధికిస్తానని తెలియజేశారు.

—+

కరీంనగరం జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం

(గో. వ. వి)

కరీంనగరం, నవంబరు 15

కరీంనగరంజిల్లా సమన్వయ కమిటీ సమావేశము ఈమధ్య జిల్లాపరిషత్ కమిటీ హాల్‌లో జరిగినది. జిల్లాకలెక్టరు శ్రీ సి వి రావు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు నిర్వహించిన పనులను సమీక్షిస్తూ రైతులు చెల్లించవలసిన అప్పులు తిరిగి రాబట్టుటములో సంతృప్తికరముగజరగటములేదనియు అందుకై అధికారులు ప్రత్యేక శ్రద్ధను పాటించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆడిట్ అబ్జెక్షన్‌లను క్లియరాఫ్ చేయవలసిందనికూడ వి. డి. ఓ లను కోరారు. జిల్లా అధికారులుద్దేశిస్తూ ఇంటర్ డిపార్టుమెంట్ సమస్యలను రాబోయే సమావేశములలో ప్రవేశపెట్టి చో పరిష్కరించుటకు సాధ్యపడగలదని వక్కాణించారు డిస్ట్రిక్టు టార్గెట్ ఆఫ్ ఎలక్ట్రిసిటీలో నిర్ణీతగురించి నిర్ణీత సమయములో నిర్ణీతమైన మొత్తములను సాధించుటకు పాటుపడాలని ఆదేశించారు.

లేఖావళి

దుబ్బాకలో విద్యుచ్ఛక్తి స్థితి

ఆర్యా!

సిద్దిపేట తాలూకాలోని దుబ్బాక గ్రామజనాభా ఆరువేల పైచిలుకు. దుబ్బాకలో సుమారు విద్యుచ్ఛక్తి మోటారు పంపు సెట్లు 70 వరకున్నాయి. ఇంకా ఇండ్లకు సప్లయి చేసిన మీటర్లు 60 వరకున్నాయి. ఇవి కాక రోజనడిచే పిండి,వడ్ల మరలు విద్యుచ్ఛక్తి సహాయముతోనే తిరుగుతాయి. సుమారు రెండు మూడు సంవత్సరాలనుండి ప్రజలు విద్యుత్తు సౌకర్యాలకు అలవడ్డారు. కాని ఈ మధ్య విద్యుత్తు సౌకర్యం మాటిమాటికి ఫెయిల్ అవడంవల్ల ప్రజలు విసుగెత్తిపోతున్నారు. ఇదివర్షాకాలము కూడా కాదయ్యె.ఇంకా వర్షాకాలంలో ఎలా ఉంటుందో నని ప్రజలు ఇప్పుడే ఆందోళన పడుతున్నారు. ఇప్పుడు దేశము ప్రమాదస్థితిలో ఉంది; అన్నిరంగాలలో అధికోత్పత్తి చేయాలని మన నాయకులు చెప్పుతున్నారు. కాని విద్యుత్తు సప్లయి ఆగిపోవడం వల్ల వ్యవసాయం మొట్టమొదలు దెబ్బ తింటుందన్న సంగతి మీకు తెలియచేస్తున్నాను. ప్రతిరోజు రేడియోవార్తలు వింటామంటే కరెంటు మొత్తానికి ఉండకపోవడమో లేదా ఆ 15నిమిషాలో 10 నిమిషాలో ఆగిపోవడమో జరుగుతుంది. మొత్తం వార్తలు వినడంకుదుకు చాలా విచారపడుతున్నారు. ఇక ఇండ్లకు సప్లయి చేసినమీటర్లలోని కరెంటు ఉరుములు వెలుతురుమాదిరి వస్తూ పోతుంటాయి. సరిగ్గా అన్నంతింటున్నప్పుడు మధ్యలో పోవడం చాలాసార్లుజరుగుతున్నాయి. అప్పుడు ప్రజల బాధ చెప్పనవసరము లేదనుకుంటాను. కాబట్టి కరెంటు అలా మాటిమాటికి ఆగి పోవడాని గల కారణాలనుతెలుసుకొని,అనుబంధసంస్థ అధికారులు జిల్లా, తాలూకా అధికారులు ఇకముందు విద్యుత్తు విషయములో ప్రజల బాధలను అరికట్టేదుకు ప్రయత్నించాలని మనవిచేయుచున్నాను.

ఇక రెండవవిషయము ఇప్పుడు పనిచేయుచున్న టాన్సఫారము దుబ్బాకకు సరిపడేఅంత కరెంటు సప్లయిచేయడం లేదంటున్నారు. ఇంకా ముందు గ్రామములో పరిశ్రమలు అధికమయ్యే సూచనలున్నాయి. కాబట్టి ఆ టాన్సఫారమును మార్చుతూ దానిస్థానే పెద్ద టాన్సఫారమును నెలకొల్పుతే బాగుంటుందని తెలియ పరుస్తున్నాను.

దుబ్బాక ఇట్లు
15-11-65 శ్రీ రాం భాస్కరు

+ ....

మెదక్ డిపో బస్సుల స్థితి

ఆర్యా!

మెదక్ డిపో బస్సులస్థితి నానాటికి దిగజారి పోవుచున్నది. ముఖ్యముగా డిపోయందు ఏబక్క బస్సు కూడా మంచి స్థితిలో లేదు. డ్రైవర్లు పుణ్యమంటూ బస్సులలో ఏకొన్నింటినో నడిపించుచున్నారు. ఈమధ్య బస్సు రేట్లు పెంచ్చిచడంతో పాటు అన్ని జిల్లాల డిపోలకు కొత్త బస్సులను ఆర్ టి సి. వారు ప్రవేశపెట్టినారు క

నేటినుండి 18 వరకు
ప్రతిరోజు మ॥ 12-00 గం॥
ప్రత్యేక ఆట
వి. వి. ఎమ్స్:
భూ కై లా స్
శా॥ ఎన్.టి.రామారావు, నాగేశ్వర రావు, జమున, రాజశ్రీ, ఎస్.వి. రంగారావు, నాగభూషణం.
ఆషా టాకీస్
శాలిబండ, హైదరాబాద్

నేడే చూడండి
శ్రవణపేయమైన పాటలతో కుటుంబములకు సందేశాన్నిచ్చే ఉత్తమ చిత్రం
శ్రీ పిక్చర్స్:
స హే లి


శా॥ ప్రదీప్‌కుమార్, కల్పన, విజయచౌదరి, రాజేంద్రనాథ్, సులోచనాఛటర్జీ, బాబ్లు.
దర్శకత్వం:
అర్జున్ హింగోరని
సంగీతం:
కళ్యాణ్‌జీ ఆనందజీ
రాయల్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
మరియు స్టేట్-బహరంగాబాద్
—జగత్ పిక్చర్స్ రిలీజ్.

18వ సంయుక్త వారం

వి. ఆర్. ఫిల్మ్స్ మహోజ్వల చిత్రం
క్ట్ సంత్ జంటా
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-45.
మరియు సాదియా-బహరంగాబాద్
లిబర్టీ సింధ్
నాందేడ్ లాతూర్
మువీస్ (ప్రవేట్ లిమిటెడ్) సమర్పణ

శనివారం
మహత్తరమైన సైనికగాథా చిత్రం
ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్
(టెక్నికలర్ - ఫాస్‌స్కోప్)
(U. S. A. 117)
(వయోజనులకు మాత్రమే)

శా: పైర్ ఎంజెలి. కెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోసేన్.
నారంగ్-హైదరాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
-విజయ రిలీజ్

4వ సంయుక్త వారం

అశోక్ హైద్రాబాద్ — **ప్యారడైజ్** సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు
మోహన్ - నిజామాబాద్

రోజు ఉ॥ 11-30 కు ఉదయం
ఆటలు గురువారం వరకు
శ్రీ శారదా వారి:
పల్నాటి యుద్ధం
(కొత్త ప్రింటు) (తెలుగు)

శ్రీ శారదా వారి
పల్నాటియుద్ధం
సరి కొత్త కాపీ
శా॥ ఎ.నాగేశ్వరరావు, ఎస్.వరలక్ష్మి, కె. వే. కన్నాంబ, లింగమూర్తి, డా॥ సుబ్బారావు.
దర్శకత్వం: ప్రసాద్.
ప్రభాత్ టాకీస్
హైదరాబాద్

3 రోజులు మాత్రమే
నేడే చూడండి!
—ప్రముఖ రచయిత్రి—
మనుషులు మమతలు

దీపక్-హైదరాబాద్
ఆటలు: 2-00, 5-30, 9-00

హైదరాబాద్-ఎ

బుధవారం నవంబర్ 17
405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా 7-15 లలిత సంగీం: 7-30 గానసుధ, 7-45 రంజాన్ ఖాన్: సారంగి, 8-00 అం-వా, 8-15 సంకీర్తనం. (భక్తి పాటలు), 8-30 కర్నగం రంగాచారి, 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ శ్రోతలకు, 2-10 ఉ-వా, 2-20 మాళవికాయ్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 దీక్షధరలు 7-30 చిత్రసీమ, 7-45 శాలచరిత్రం, (ప్రసంగం), 8-00 నాటిక (విజయవాడ నుండి రిలే), 8-30 శాస్త్రీయ సంగీతం, ప్రసంగం, (హిందీ), రామమూర్తి 'రేణు' 8-45 సుగం సంగీత్, 9-50 పార్లమెంటులో నేడు 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 రంజాన్ ఖాన్: సారంగి, 10-00 నవరస్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ. (3355 కిలోసై)
(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 వయోలిన్: నిలయవిద్వాంసుడు, 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-00 వయోలిన్: నిలయవిద్వాంసుడు 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైదరాబాదు ఎ వలె, 9-45 కర్నగం రంగాచారి, 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వలె, 7-30 సంగీత శిక్షణ, 7-45 వేమూరి వసంతరావు, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వలె. 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-15 వార్తలు - వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళాసమాజం, (హైదరాబాదునుండి రిలే), 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాద్ వలె, 6-00 అం-వా, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, (హైదరాబాదు నుండి రిలే), 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 విశేషాలు, పరికరనలు, ధరలు, 7-30 మన పట్టణాలను ఎదుర్కొంటున్న సమస్యలు - మురికి నీటి పారుదల పారిశుద్ధ్యము ప్రసంగము, 7-40 ఈలెపాట 7-45 వాద్యబృందం, 8-00 తిండి దొంగ, నాటిక, రచన: శ్రీ శ్రీ నాగేశ్వరరావు, 8-30 విశ్వవిద్యాలయాలకు, 8-50 విరామ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 లలిత సంగీతం: ఎస్. వి. గోవిందాచార్యులు, 10-00 వేమూరివసంజాతి, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

నేటినుండి 18 వరకు
ప్రతిరోజు ఉ॥ 11-30 కు
ప్రత్యేక ఆటలు:
వీరఖడ్గ రహస్యం
శా: ఆనంద్, రాజనాల పండరీబాయి, దేవిక.
కమల్- చాదర్‌ఘాట్, హైదరాబాద్

నెహ్రూ ఆదర్శాలు, ఆకాంక్షల ప్రతిబింబమే నేటి భారత్

అన్నింటా స్వయం ఆధారితం కావాలనే నెహ్రూ కాంక్షించారని ఉప రాష్ట్రపతి

కావలి, నవం 15

నెహ్రూ శారీరకముగా మనతో లేకున్నా వారి ఆదర్శాలు, విధానాల సజీవ ప్రతిబింబమే నేటి భారతదేశమని ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ ఇక్కడ పేర్కొన్నారు.

నేడు భారతదేశంలోని 450 మిలియన్‌ల ప్రజలు స్వేచ్ఛతో, విశ్వాసంతో మనగల్గుతున్నారంటే మూఢ విశ్వాసాలు, ఇతరులపై ఆధారపడే తత్వం నుండి మనను వెలికితేవడానికి నిరంతరముకృషిచేసిన జవహర్‌లాల్ నెహ్రూ వల్లనేనని ఈ సత్యాన్ని ఎవరూ విస్మరించలేరని జాకిర్ హుస్సేన్ అన్నారు.

విశ్వోదయవారు నడిపే కళాశాలను నెహ్రూకు అంకితమిస్తూ జవహర్ భారతిగా పేరుపెట్టిన సందర్భంలో భారత ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పై విధంగా తెలిపారు నెహ్రూ ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు, ఆదర్శాలకు కృషిచేశారని సాంఘికత్వీమంతేవారిదృష్టిలో కేవలం విదేశీ పాలన నుండి విముక్తి కాదని, ప్రజలందరికి సాంఘిక న్యాయం పూర్తిఆర్థికాభివృద్ధి వారిలక్ష్యమై ఉండెనని దేశ ప్రజలు స్వయం ఆధారితులై క్రమాభివృద్ధిని సాధించాలని కాంక్షించారని తెలిపారు డా॥ హుస్సేన్. ఈ కార్యక్రమానికి వి. గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. మద్రాస్‌లోని యు ఎస్. కాన్సిల్ జనరల్ బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గూడా హాజరైనారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ సభ్యత్వం

1965లో కొత్త రికార్డు

హైదరాబాదు, నవం 15

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వము గత సంవత్సరములో 2,20,512 ఉండగా 1965లో 18,16,048కు పెరిగింది.

రాజకీయ రంగాల్లో ఈ సభ్యత్వం కొత్త రికార్డుగా పరిగణింపబడుతున్నది.

1965లో ఈ ప్రాథమిక సభ్యత్వం జిల్లావారీగా ఈక్రింద గుర్తింపబడింది:- పశ్చిమ గోదావరి 2,44,016; తూర్పు గోదావరి 1,89,427: హైద్రాబాద్ నగరం 1,02;200; గుంటూరు 88,804; శ్రీకాకుళం 72,026; విజయవాడ నగరం 67,797; విశాఖపట్నం 64,885; కృష్ణా 63,695; నల్గొండ 49,807; ఖమ్మం 41,040; వరంగల్ 39,433; కరీంనగర్ 38,987: మహబూబ్‌నగర్ 35,113; మెదక్ 34,920; నెల్లూరు 29,930; చిత్తూరు 29,287; కర్నూలు 28,458; హైదరాబాదుజిల్లా 28,554; అదిలాబాద్ 28,450; అనంతపూర్ 21,250; నిజామాబాద్ 17,011; కడప 16,403.

దేశాభ్యుదయానికి సక్రమ విద్యా పద్ధతి

కావలిలో ఉపరాష్ట్రపతి ప్రసంగం

కావలి, నవం 15

మన దేశ భావిశాగోదయము సక్రమమైన విద్యా పద్ధతిపై ఆధారపడియున్నదని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నిన్న ఇక్కడ అన్నారు-

విశ్వోదయావారు ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని ఆయన వెల్లడి చేశారు. ఈ సంస్థ ఆధ్యాత్మిక, సామాజిక, విద్యా అభివృద్ధి దృష్ట్యా 1950 లో ఇచ్చట స్థాపింపబడింది.

దేశము యొక్క భవిష్యత్తు పాఠశాలలో, కళాశాలలో గంట గంటకు తయారుచేయబడుతున్నదని, వీటిలోనే దీనికి పునాదులు నిర్మింపబడుతున్నాయని, పునాదులు సక్రమముగా లేని యెడల పై నిర్మాణ మాతయాకూలిపోవునని ఆయన విదితరించారు. ప్రయివేటు రంగంలోని చారు విద్యను ఒక ప్రచారంగా పరిగణించుటను ప్రశంసిస్తూ, అట్లు చేయనియెడల విద్య వైతన్య రాహిత్యమగునని ఆయన ప్రబోధించారు.

విశ్వోదయా సంస్థవారు ఇచ్చట ఒక ఫస్టు గ్రేడు కళాశాలను నడుపుతున్నారని దీని పేరు ఈ రోజు నుండి జవహర్ భారతి కళాశాలగా మార్పబడిందని ఇదిగాక వీరు బాలబాలికలకు ఉన్నత పాఠశాలలు గూడా నడుపుతున్నారని ఆయన తెలియచేశా.

నెహ్రూ జయంత్యుత్సవాలు

హైదరాబాద్, నవం 15

ఆదివారము 14-11-65వ తేదీన ఉదయము 11-30 గంటలకు స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారి జయంత్యుత్సవం ఆర్య పైమరీస్కూల్ చాదర్‌ఘాట్‌లో జర్పినాము.

ఇట్టి కార్యక్రమమునకు శ్రీ నరసింహాచారిగారు అధ్యక్షత వహించారు.

కుమారి కె. శ్యామల, ఎల్. పుష్ప ఉపాధ్యాయినులు ప్రార్థన చేశారు.

శ్రీ దేవయ్య, కుమారి ఇ. పుష్ప, కృష్ణదాస్‌గారు ప్రసంగించినారు. విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టబడినది.

జలక్షత్రియ ప్రకాశ హిందీ విద్యాలయం

జలక్షత్రియ ప్రకాశ్ హిందీ విద్యాలయ ఉన్నత పాఠశాల - దౌరాహి జిన్సీలో నవంబర్ 14వ తేదీన ఉదయం 10న్నరకు విద్యాలయ భవనమునయి నెహ్రూ జన్మదిన మరియు బాలల దినోత్సవ సందర్భమున విద్యార్థి సంఘ కార్యదర్శి మాస్టర్ సత్యనారాయణ జాతీయ పతాకమును ఎగుర వేశారు. ఈ సందర్భమున ప్రధానోపాధ్యాయులు శ్రీ డి.యం. శంకర్‌రావుగారు మరియు హిందీ పండిట్ శ్రీనారాయణ దాస్‌గారు ప్రసంగించిరి. విద్యాలయ ఉపాధ్యాయ సంఘం పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టిరి.

వీర్ అభిమన్యు కల్చరల్ అసోసియేషన్

వీర్ అభిమన్యు కల్చరల్ అసోసియేషన్ సభ్యులు నిన్న ఇక్కడ హైదరాబాద్‌లో నెహ్రూ జయంతి జరుపబడినది.

శ్రీ కె సత్యనారాయణఎల్.సి.ఇ. అధ్యక్షత వహించారు. నెహ్రూగారి భక్తిపటమును పుష్పమాలతో అలంకరించారు. శ్రీ ఎ. యాదయ్య, పండిట్ ముస్తఫాయావర్ మరియు సి. సత్యనారాయణ— నెహ్రూగారి జీవితము గురించి ఉపన్యసించారు. సుకియ నెహ్రూగా కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమము ఉపాధ్యక్షుడు శ్రీ జి ఎస్. యాదగిరి మరియు కార్యదర్శి శ్రీ బి. నర్సింహ అధ్యక్షతలో జరిగినది. నగరపురపాలక సంఘముచారిచే సాయంత్రం 8 గంటలకు నెహ్రూగారి చలనచిత్రం చూపబడినది.

ఈ కార్యక్రమము జాతీయగీతంతో ముగించబడినది.

వెంకటరావు మెమోరియల్ పాఠశాల

తేది 14-11-65 సాయంత్రము 4 గంటలకు శ్రీ వెంకటరావు స్మారకోన్నత పాఠశాల (లాల్ దర్వాజ)లో పూజ్య నెహ్రూజీ 76వ జన్మదిన సందర్భమున పిల్లల దినం వైభవంగా జరిగింది. శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ (ఎం.ఎల్.ఎ) అధ్యక్షత వహించారు. ప్రారంభంలో పాఠశాలా విద్యార్థులు కైఫిల్ వినాసాలు చేశారు. 8వ తరగతి "ఎ" విద్యార్థులు నెహ్రూజీ 76వ జన్మదిన సూచకముగా 76 ప్రశ్నోత్తరులు ఏర్పాటుగావించగా శ్రీలక్ష్మణ్ బాపూజీ వెలిగించారు. పిమ్మట పాఠశాల విద్యార్థినులు సి. విజయలక్ష్మి, జి. విజయలక్ష్మి, అన్నపూర్ణ ప్రార్థన చేశారు. అధ్యక్షులను, ఉపన్యాసకులను పాఠశాలా కార్యనిర్వాహకవర్గ ఉపాధ్యక్షులు శ్రీ బి. వెంకటస్వామి సభికులకు పరిచయం చేశారు. అధ్యక్షులు నెహ్రూజీ ఆదర్శములను తెలిపారు. శ్రీ మౌలానా అబుల్ యూసఫ్ గారు శ్రీ మనోహర్‌రాజ్ నక్సేనా, శ్రీ గురునాథ్ ప్రసాద్ నక్సేనా ప్రభృతులు స్వాతంత్ర్యపోరాటములో నెహ్రూజీ ధైర్య స్థయిర్యాలు పేర్కొన్నారు.

నెహ్రూజీపై వాయిద్య ఉత్తమ రచనకు ముఖ్యంగా 9, 10 తరగతుల విద్యార్థులకు 25 రూపాయలు బహుమాను ఇవ్వదలచినట్లు శ్రీ గురునాథ్ ప్రసాద్ నక్సేనా వాగ్దానముచేశారు. 8వ తరగతి విద్యార్థిని చి॥ అన్నపూర్ణ నాట్యం చేసింది. శ్రీ కె. వి. రామారావు దేశమాతపై గేయం చదివారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు "ఆచార్య" నూతి నారాయణరావుగారు వందన సమర్పణ చేశారు. పాఠశాల కార్యనిర్వాహకవర్గ ఉపాధ్యక్షులు శ్రీ బి. వెంకటస్వామి; కార్యనిర్వాహకవర్గ కార్యదర్శి శ్రీ ఇంద్రసింగ్‌ల ఆధ్వర్యమున పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడెను.

అఫ్జల్‌గంజ్ మాధ్యమిక పాఠశాల

బాలల దినోత్సవసందర్భాన నిన్నటి దినము అఫ్జల్‌గంజ్ మాధ్యమిక పాఠశాలలో ఒక సమావేశము జరిగెను. కార్యక్రమము జాతీయ పతాక వందనము, జాతీయ గీతము 'వందే మాతరం' పాటతో ప్రారంభించింది. బాలలు, ఉపాధ్యాయులు నెహ్రూ జీవితమునుగూర్చి ఆతను సాధించినఘన కార్యాలను గూర్చి ప్రసంగించారు.

జమయతుల్ ఉలేమా

నెహ్రూ జయంత్యుత్సవ సందర్భాన నన్నటి దినము జమయతుల్ ఉలేమా ఆంధ్రప్రదేశ్ విభాగము ఆధ్వర్యాన ఒక సమావేశము జరుపబడెను. ఈ సంస్థ ఉపాధ్యక్షుడు, యం. యల్. సి, శ్రీ అబూయూసఫ్ అధ్యక్షత వహించగా హైదరాబాద్ సంఘపు కార్యదర్శి శ్రీ అహమదుల్లాఖాదిరి (యం యల్. సి) అధ్యక్షుడు డాక్టరు తురాబ్‌అలీ ప్రసంగించారు. శ్రీ ఖాదిరి జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలో దేశ సమైక్యతా కృషి అతి ఘనమైనదని ఆయన ప్రబోధించిన మత సామరస్యత్వము ప్రతి ఒక్కరూ అనుకరించవలసిన విషయమని అన్నారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్

నిన్నటి దినము సాయంకాలము ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరిగిన బాలల దినోత్సవ సందర్భాన రాష్ట్ర గవర్నరు సమావేశమునకు అధ్యక్షత వహించగా ఆయన సతీమణి శ్రీమతి పొన్నమ్మ తానుపిల్చె బాలలకు బహుమతులు పంచి పెట్టారు.

శ్రీ పి.సుందరయ్య ఆరోగ్యం

హైదరాబాదు, నవంబరు 15

శ్రీ పి. సుందరయ్య సోవియట్ డాక్టర్ల చికిత్సవల్ల లాభము పొందుతున్నారని ఎ.పి.టి.యు.సి ప్రధాన కార్యదర్శి శ్రీయస్.సత్యనారాయణ రెడ్డి నిన్నటిదినము ఇక్కడ పత్రికా విలేఖరులకు వెల్లడిచేశారు

సోవియట్ యూనియన్‌లో అత్యుత్తమ ఆస్పత్రి అని పేరు పొందిన యు.యస్.యస్ ఆర్. కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘంవారి ఆస్పత్రిలో చికిత్సపొందుకున్న శ్రీసుందరయ్యను శ్రీ రెడ్డి తాను రష్యా సందర్శించినప్పుడు కలిశానని చెప్పారు.

ప్రముఖులయిన 18గురు డాక్టర్లు ఆచార్యమిత్ నాయకత్వాన సుందరయ్యకు ఆపరేషన్ చేశారని ఇది చాల కష్టతరమైన ఆపరేషన్ అని ఆరోగ్య అన్నారు.

శ్రీ సుందరయ్య ప్రస్తుతము తన గదిలో తిరుగగలుగుతున్నారని తాను ఆతనిని కలిసినప్పుడు ఆయన సంతోషముగా ఉన్నారని, ఆస్పత్రిలో మరియొక 15రోజులున్నతరాత ఆరోగ్య అభివృద్ధి కొరకయి ఒక శానిటోరియంకు వెళ్లుతాడని రెడ్డి తెలియచేశారు.

ఎల్లారెడ్డి తాలూకా స్వర్ణకారుల స్థితిగతులు

అభివృద్ధిపరచడానికి కృషి

ఎల్లారెడ్డి, నవంబరు 15

ఈమధ్య స్వర్ణకారుల సమావేశము నిమిత్తి అధ్యక్షులు యల్. కేశవరెడ్డి అధ్వర్యమున జరుపబడెను. ఇందులో సుమారు 200కు పైగా సభ్యులు పాల్గొనిరి. ఇట్టి సమావేశము నూతన ఎన్నికల నిమిత్తము స్వర్ణకారుల సహాయార్థము ఏర్పాటుచేయనైనది. ఎల్లారెడ్డి తాలూకా స్వర్ణకారుల సంఘ కార్యదర్శి శ్రీ అవనాధుల భద్రయ్య తమ నివేదికలో ఎల్లారెడ్డితాలూకా స్వర్ణకారులు కడుపేదవారు, అన్నానికి గూడా తేలేక చాలా బాధపడుచున్నారని ప్రభుత్వం వారు ఎల్లారెడ్డి తాలూకా స్వర్ణకారులకు చేసిన సహాయము పదకొండు మందికి మాత్రమే లభించినదని. ఈ తాలూకాలోని మిగతా స్వర్ణకారుల సహాయార్థము ప్రభుత్వము వెంటనే చర్యలకొరకు ఏర్పరిచి, విదవ శ్రీ భద్రయ్యగుప్త పంచాయతీ మెంబరు తన ఉపన్యాసములో స్వర్ణకారులకు తగు సహాయమునకయి ప్రభుత్వము వెంటనే పూనుకొనవలెనని ప్రస్తుతము మనదేశము క్లిష్టపరిస్థితులలో ఉన్నదని పేదలైన స్వర్ణకారులు కూడా తమ విశాల హృదయాలను చూపించి దేశానికి సహాయపడవలెనని తెలిపిరి. విదవ శ్రీ మోహన్‌రావు వకీలుగారు ఎల్లారెడ్డి స్వర్ణకారులు కడుపేదవారనియు వారికి తప్పకుండా వెంటనే ప్రభుత్వము సహాయపడుట ధర్మము అని తెల్పిరి. విదవ సమావేశాధ్యక్షులు కేశవరెడ్డిగారు తమ ఉపన్యాసములో స్వర్ణకారుల సహాయార్థము పై అధికారులతో సంప్రదించి తగు సహాయము చేయగలనని చెప్పివారు.

విదవ ఎల్లారెడ్డి తాలూకా స్వర్ణకారుల సంఘ ఎన్నికలు జరిగి ఏకగ్రీవముగా ఈక్రిందివారిని ఎన్నుకొనిరి.

అధ్యక్షులు అవనాధుల భద్రయ్య, ఉపాధ్యక్షులు నాగిరెడ్డిపేట బంగారయ్య, కార్యదర్శి లింగంపేట గంగయ్య, ఉపకార్యదర్శి మల్కాపురం రాములు. కోశాధికారి ధర్మపురి రాములు. మెంబర్లు: బ్రహ్మయ్య గోపాల్‌పేట, దుర్గయ్యగోపాల్‌పేట మల్కాపురం బ్రహ్మయ్య, లింగంపేట అంజయ్య మరియు వేంకటేశం గాంధారి, బ్రహ్మయ్య సింగితం.

పాఠశాలలో ఒక సమావేశము జరిగెను. కార్యక్రమము జాతీయ పతాక వందనము, జాతీయ గీతము 'వందే మాతరం' పాటతో ప్రారంభించింది. బాలలు, ఉపాధ్యాయులు నెహ్రూ జీవితమునుగూర్చి ఆతను సాధించినఘన కార్యాలను గూర్చి ప్రసంగించారు.

ప్యాలెస్‌నుండి నేకరించిన అపురూపమైన వస్తువులు
నేకరణదార్లు మరువకండి అబిడ్‌రోడ్ మూసా బిల్డింగ్‌లో
21-11-65 ఆదివారం 22-11-65 సోమవారం
ఉ॥ 10-0 గం. రెండు రోజుల
గొప్ప వేలం
క్యూరియోస్ పూర్వపు చైనా, ఫ్రెంచి, ఇస్తంబుల్ వాసెస్, పాలరాయి, కంచు విగ్రహములు, కింగ్స్ పేటెంట్ మరియు ఇతర ఇంగ్లీష్ కట్లరీ, క్రాకరీ, గ్లాస్‌వేర్, ఇ. పి. వేర్, ఆస్లర్స్, ఫ్రెంచి చాందిలరీలు, క్యాస్కెట్స్, ఇంగ్లీష్ ఫిట్టింగ్స్, ఇంగ్లీష్, పర్షియన్ తివాచీలు, డ్యూరీలు మరియు మంచి పనితనంగల ఫర్నీచర్ అమ్మకమునకు రెండు రోజులముందు తరిత.
జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్, ఫోన్: 41849

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చీఫ్ ఇంజనీర్ (సివిల్) కార్యాలయం, విద్యుత్ శాఖ
హైదరాబాద్-(ఆంధ్ర)

టెండర్ నోటీస్ (లమ్సం కంట్రాక్టు)

స్పెసిఫికేషన్ నెం: C. 182/LS-15/65

దిగువ ఉదాహరించిన పనికి చీఫ్ ఇంజనీర్ (సివిల్) విద్యుత్ శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌కు 1-2-1966 సాయంత్రం 3-30 వరకు అందునట్లు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. అదేరోజు సాయంత్రం 4-0 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస సంఖ్య	పని పేరు	టెండర్ ధరావతు పైకం	పనులు పూర్తి చేయవలసిన తేది	సేల్స్‌టాక్సుతో టెండర్ మొత్తం	డాక్యుమెంట్ల ఖరీదు	టెండర్ డాక్యుమెంట్ల తేది
1.	నల్గొండ పట్టణ లైనింగ్ వర్కుతో సహా హెడ్‌రేస్ టన్నల్ ప్రత్యేకం	6,45,000	30-6-1966	115.26	12-1-66	

టెండర్ నిబంధనల వివరములు, నిర్ణీత ఫారములు, షెడ్యూల్స్, ప్లానులు, ప్రాతపూర్వకమైన స్పెసిఫికేషన్ మరియు పనిరోజులలో 12-1-66 నుండి 25-1-66 వరకు టెండర్ డాక్యుమెంట్ల ఖరీదును నగదులో చెల్లించి (వాపసు యివ్వబడనివి) పైన పేర్కొన్న పైకం చెల్లించి చీఫ్ ఇంజనీర్ (సివిల్) విద్యుత్ శాఖ నెం: PWD/259 హైదరాబాద్, హైదరాబాద్ నుండి పొందవచ్చును.

టన్నల్ నిర్మాణములలో పూర్వానుభవం మరియు తమ ఆర్థికస్థోమతల కృప్తికరమైన సాక్ష్యాధారముల సమర్పించుచున్నట్టి రిజిష్టరయిన 'ఎ' తరగతి కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్ షెడ్యూల్స్, ప్లానులు, ఫారములు సప్లయి చేయబడును. టన్నల్ నిర్మాణంలో ప్రఖ్యాతిచెందిన ప్రముఖ కంపెనీల విషయంలో ఈ నిబంధన వర్తించదు.

ఉద్దేశ్యంగల టెండర్దార్లు పైన పేర్కొన్న నిబంధనల గమనించవలెను.

టెలిగ్రామ్స్: "హైడ్రాలిక్స్" హైదరాబాద్: ఫోన్: 84712

(సం.) కె. వి. శ్రీనివాసరావు
చీఫ్ ఇంజనీర్ (సివిల్)
విద్యుత్‌శాఖ, హైదరాబాద్.

నేడే చూడండి — నేడే చూడండి
రాహత్ మహల్- ముషీరాబాద్
కీ॥ శే॥ హెచ్. యమ్. రెడ్డి సమర్పించిన
రోహిణి వారి: **"ప్రతిజ్ఞ"** (కొత్త ప్రింటు)
శా: సావిత్రి, గిరిజ, గుమ్మడి, శాంతారావు, రాజనాల, రమణారెడ్డి.
ఆటలు; 6-15, 9-15

4వ సంయుక్త వారం
మృదుమధురమైన భక్తిరస గీతాలు నయనానందమైన మహత్తర సన్నివేశాలతోనిండిన మహోజ్వల పౌరాణిక గాథా చిత్రం
అంజలీదేవి సమర్పించు చిన్నీ బ్రదర్స్‌వారి:
సతీ సక్కుబాయి

శా: అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.
దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: ఆదినారాయణరావు
సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు
లక్ష్మి- వరంగల్
అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-15, 6-00, 9-30
—వాసు రిలీజ్

తూర్పు పాకిస్తానులో ప్రజల తీవ్ర అసంతృప్తి

భారత పాకిస్తాన్ దేశాల మధ్య పోరాటం జరిగిన యుద్ధ రంగాలకు వెయ్యిమైళ్ళ దూరములో ఉన్నప్పటికీ పాక్ వాయకులు తూర్పు పాకిస్తానుకు ఈ యుద్ధంతో అన్యాయముగా ముడిపెట్టారు. ఇందుకు ప్రజల ఆమోదం లభించలేదు.

తూర్పు పాకిస్తాన్ ప్రజలు బలవంతం మీద ఈ యుద్ధములో పాల్గొనవలసి వచ్చింది. ఎక్కడ ఏమి ఆపద ముంచుకొని వస్తుందో అని ప్రజలు పాలాలు అరకేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. బైలు కత విధిస్తామనీ, ఆస్తులు ఆపు చేస్తానీ భయపెట్టి ఒక్కొక్కరి దగ్గిర నుండి రూ. 8 వందల నుంచి రూ 10 వేల వరకు యుద్ధ నిధి విరాళం వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ కోశాగారములోని ధనమంతా సైన్యానికి వెచ్చించడముచేత ప్రజా అవసరాలు కార్యక్రమాలు అమలు విధులు లభించడం లేదు విద్యావసతులే గడవక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో గత ఎనిమిది వారాలలో ప్రభుత్వ విధానాలనువ్యతిరేకించారన్న నెపంతో విద్యార్థులతో సహా రెండు వేల మంది పౌరులను సైళ్ళల్లో బంధించారు. తూర్పు పాకిస్తాన్ అంతటా ఇంకా అనేక మందిని బంధించడం జరుగుతున్నదని వార్తలు వస్తున్నాయి. సరిహద్దునున్న పట్టణాలలోనూ, గ్రామాలలోనూ ప్రజల ఇండ్లలోనూ అస్త్రశస్త్రాలనూ ఎటువంటి పరిశోధనలు జరుపుతున్నట్లు సమాచారము అందింది. ఈ ప్రాంతములో అత్యంత ప్రముఖులైన రాజకీయనాయకులనూ సంఘ సేవకులనూ అనేక మందిని పాక్ ప్రభుత్వం సైళ్ళలో బంధించింది.

ప్రజాస్వామిక హక్కులు కావాలనీ, తూర్పుపాకిస్తాన్‌ను పశ్చిమ పాకిస్తాన్‌తో సమానముగా చూడాలనీ ఇక్కడి ప్రజలు చిరకాలముగా ఆందోళన కొనసాగిస్తున్నారు. తమ దేశాభివృద్ధి కార్యక్రమాలలో తూర్పు పాకిస్తాన్ ప్రజలకు సరియైన భాగస్వామ్యం దీనాడూ లభ్యం కాలేదు. ఈ సంవత్సరం ఆగస్టులో తూర్పు పాక్ సభ్యులు ఉద్యోగాలు ఇవ్వడంలోనూ, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల విషయంలోనూ వివక్ష చూపడం జరుగుతున్నదనీ, పరిస్థితులు ఇదే విధముగా ఉంటే తూర్పు పాక్ ప్రజలు తిరుగుబాటు చెయ్యడం తథ్యమనీ గట్టిగా హెచ్చరించారు. మరో సభ్యుడు తూర్పుపాకిస్తాన్‌కు సవిధమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవనీ, పాక్ నియంతలకు కేవలం గులాముగా తయారయ్యిందనీ, తూర్పు పాకిస్తాన్ ప్రజల ఆదర్శాభిమానాలు ప్రభుత్వానికి లభించడములేదనీ తీవ్రంగా విమర్శించారు.

భారతదేశ విభజన అనంతరము ఈ ప్రాంతాన్ని పాకిస్తానులో కలిపివెయ్యడం జరిగింది కాని జాతి, సంస్కృతి, భాష మొదలైన విషయాలలో పశ్చిమ పాకిస్తాన్ ప్రజలకూ ఇక్కడి ప్రజలకూ ఎటువంటి సంబంధం లేదు. పాకు ప్రభుత్వం కేవలం స్వార్థాన్ని దృష్టిలో పెట్టుకొని తమ విద్వేషాలను రెచ్చగొట్టాలనీ, భారతదేశాన్ని అణచి వెయ్యడానికి ఉద్యమం ప్రారంభించాలనీ ఎన్ని ప్రయత్నాలు సాగించినా ఫలితం లేక పోయింది. పాకు నియంతలకు అనుకూలముగా ఉన్న వర్గం అధికారంలోకి రాలేదన్న భయముతోనే దాదాపు 84 స్థానాలు ఖాళీగా ఉన్నప్పటికీ 1958లో తూర్పు పాకిస్తాన్‌లో రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరపలేదు అతర్వాత 1954 లో మొన్నికలు జరిగాయి. కాని అధికారంలో ఉన్న ముస్లింలీగ్‌కు మొత్తం 9 స్థానాలలోనూ పది స్థానాలు మాత్రమే వచ్చాయి. కేవలం ఇందువల్లనే దరిమిలా రాష్ట్ర శాసనసభను రద్దు చెయ్యడం జరిగింది. ఆ తర్వాత నుంచి మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇక్కడ సైనిక పరిపాలన కొనసాగింది.

ఆర్థికాభివృద్ధికి సంబంధించి తూర్పు పాకిస్తాన్‌కు అన్యాయము జరిగింది. తూర్పుపాకిస్తాన్ ప్రజల తలసరి ఆదాయము పెరగలేదు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ నిధులలో మూడింట రెండువంతులు పశ్చిమ పాకిస్తాన్‌కే కేటాయించడంజరిగింది. విదేశీ సహాయంనుంచి యెక్కువ మొత్తం పశ్చిమ పాకిస్తాన్‌కే దక్కింది. ఆఖరుకి సైన్యములో కూడా తూర్పు పాకిస్తానుకు సరియైన ప్రాతినిధ్యం లేకుండా చేశారు. వాణిజ్య పారిశ్రామిక రంగాలలో కూడా పశ్చిమపాకిస్తాన్‌దే పైచెయ్యి. ఇందువలన ప్రజలలో అసంతృప్తి కలిగింది.

ప్రజలదృష్టి మళ్ళించడానికి పాక్ ప్రభుత్వం ఈ ప్రాంతంలో మతకలహాలను రెచ్చగొట్టింది. ప్రజలను అణచివేయడానికి ప్రయత్నించింది. తూర్పు పాకిస్తాన్‌లో గోశాల మిల్లులలో పనిచేసే కార్మికులు సమ్మెచేస్తే పోలీసులు విపరీతహింసగా కాల్పులుజరిపిన ఫలితముగా 4 వందల మంది దుర్మరణం పాలయ్యారు. ఇంకా అనేక వందల మంది కార్మికులు గాయపడినారు. ధర్నాలనూ గూండాలనూ ప్రోత్సహించి కార్మిక వాడలను లూటీ చేయించింది. ఈ గూండాలు కార్మికుల ఆస్తులను దోచుకున్నారు. కొందరు కార్మికులను వారిఇండ్లలోనే మొరటుకత్తులతో హత్యచేయడం జరిగింది. ఈ హత్యాకాండ చూచి తూర్పుపాకిస్తాన్ ప్రజలు భయభ్రాంతులయ్యారు.

ప్రజల స్వాతంత్ర్య కాంక్షనూ, ప్రజల ఉద్యమాలనూ అణచి వెయ్యడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అధికసంఖ్యలో రాజకీయ నాయకులనూ సంఘ సేవకులనూ బంధించి జైళ్ళకు పంపిస్తున్నది. పత్రికాస్వాతంత్ర్యంలేకుండా చేసింది విద్యార్థి ఉద్యమాలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నది. తూర్పు పాకిస్తాన్‌లో గత సెప్టెంబరులో ఆదమ్‌జీ గోశాల మిల్లుకు సమీపంలో కార్మికులు ప్రదర్శనలు జరిపినప్పుడు కార్మికుల చెదరగొట్టాలన్న నెపంతో పాక్ పోలీసులు అనేకమంది కార్మికులనూ, పేదకుటుంబాలనూ కాల్చి చంపారనీ పోలీసుల అత్యాచారానికిగురియైనవారిలో కార్మిక సంఘ ఉపాధ్యక్షుడు కూడా ఉన్నాడనీ 'పాకిస్తాన్ అబ్జర్వర్' అనే పత్రిక వ్రాసింది.

భారత - పాకిస్తాన్ దేశాల మధ్య సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుంచీ తూర్పు పాకిస్తాన్ ప్రజల పరిస్థితి మరీ దగజారి పోయింది. బరువు భారము అంతా తూర్పు పాక్ ప్రజలే వహించవలసి వస్తున్నది. దీనికితోడు పాక్ నియంతల పక్షపాతం. తూర్పు పాకిస్తాను ప్రజలను పూర్తిగా అణచివెయ్యడానికి పాకిస్తాను ప్రభుత్వం ఎంత ప్రయత్నిస్తున్నా ప్రజల ఉద్యమాలు క్రమముగా బలపడుతున్నాయి. ప్రజాస్వామిక హక్కులకోసం పోరాటం జరిపేందుకు తూర్పు పాకిస్తాను ప్రజలు సమాయత్తం అవుతున్నారు. ఇక్కడి ప్రజలు ఇకముందు పశ్చిమ పాక్ అధికారులు శాసనలుగా వ్యవహరించరు. ఆర్థికాభివృద్ధికి అయితేనేమి, రాజకీయహక్కుల సాధనకయితేనేమి తూర్పు పాకిస్తాను ప్రజలు పోరాటం జరపడానికే కృతనిశ్చయులయ్యారు.

(మొదటి పేజీ తరువాయి)

మన దేశంలో ఆరుదుగా దొరకు రాగి కూడా మనరాష్ట్రములోదొరకు సూచనలున్నాయని దీని విషయమయి ఉక్కు గనుల మంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డి వివిధపరిశీలనలు ఈ విస్తున్నారని కొన్ని స్థలాలలో అత్యుత్తమ రాగి దొరుకు సూచనలున్నాయని, ఇవి కాక మన రాష్ట్రములో ఇతర లోహములు కూడా లభ్యముకావచ్చునని, హైదరాబాద్ లోహపరిశోధక సంఘము వారు తగు కృషి జరిపిన, దేశములోని అనేక మంది పెట్టుబడిదార్లను మన రాష్ట్రానికి ఆకర్షించవచ్చునని ఆయన వ్యక్తపరిచారు.

ఈ విషయంలో ప్రభుత్వ పరిశ్రమల శాఖలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సాంకేతిక నిపుణుల శాఖవారి సహాయాన్ని హైదరాబాదు లోహపరిశోధక సంఘంవారికి ఇచ్చుటకు కాను సంసిద్ధుడుగా ఉన్నానని కాబట్టి ఈ సంస్థవారు పెద్దపెద్ద పరిశ్రమలను నిర్వహించి రాష్ట్రంలో పరిశ్రమవాతావరణాన్ని కెరలోల్పాలని డాక్టరు రెడ్డి ఉద్బోధించారు.

ఇకమీదట తలపెట్టబోవు పథకాలు తయారుచేయబడు బడ్జెట్ పద్దులు రక్షణకృషికి అనుగుణ్యంగా ఉండాలని రక్షణకృషి దేశంలో ప్రస్తుతము ఒక శాశ్వతసమస్యగా ఏర్పడిందని ఆయన అన్నారు.

ప్రస్తుత కాలంలో వ్యవసాయానికి పరిశ్రమకు తారతమ్యం తెలిసికొనుట దుర్ఘటంగా ఉన్నది. ఇవి రెండూ పూర్తిగా మిళితమైపోయాయని ఇంతవరకు వ్యవసాయం ఒక వృత్తిగా పరిగణింపబడినందున అది అభివృద్ధికాలేదని కాని ఇకమీదట దాని నొక వ్యాపారసంస్థగాపరిగణించిలాభములు పొందుటకు కృషిచెయ్యాలని అప్పటికి కాని వ్యవసాయం అభివృద్ధి కాదని ఆయన విశదీకరించారు

అంతకు పూర్వము ఈ సంస్థ చైర్మన్ డాక్టరు ఆర్. వి. టంకాంకర్ గత సంవత్సరంలో ఈ సంస్థ వారు అనేక మార్లు సమావేశమయ్యారని అనేక మంది నిపుణులు ప్రసంగించారని వెల్లడిచేస్తూ భారతీయ లోహముల సంఘ అఖిలభారత సమావేశం 1966 సంవత్సరము జనవరిలో హైదరాబాదులో ఏర్పాటుచెయ్యాలని తీర్మానింపబడినదని తెలియజేశారు.

ఈ సంస్థ హైదరాబాదు సంఘము వారు రాష్ట్ర పరిశ్రమాభివృద్ధికి తీవ్ర కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అనేక స్వాభావిక వనరులు లోహపు గనులు ఉన్నాయని, వీటిని క్రమబద్ధతులలో ప్రత్యేకతీయవలెనని ఈ కృషికి ఈ సంస్థవారు పూర్తిగా సహకరించగలరని ఆయన హామీ ఇచ్చారు

తదుపరి కొందరు నిపుణులు ఒక ఫ్యూచర్ ప్రణాళిక ఏర్పడి రాష్ట్ర పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన వివిధ సమస్యలను చర్చించారు ముఖ్యముగా లోహ సంబంధమైన పరిశ్రమలను గూర్చి చర్చించారు. కార్యదర్శి డా॥ వి. చంద్రశేఖర్ వందన సమర్పణ చేశారు.

.....

డిఫెన్సుఫండ్‌కు రు॥ 555 విరాళం

(స్వ వి)

కొడంగల్, నవంబరు 16

పంచాయతీ సమితి కొడంగల్ ఉద్యోగులు మరియు అధ్యక్షులు కలిసి 555 రూపాయలు డిఫెన్సు ఫండ్‌కు యిచ్చినారు.

భయములేని ప్రపంచం కొరకు

".....దేశముయొక్క రక్షణ నేడుగాని లేక ఏ సమయమందైనా, ఆదేశానికి ఉన్న ఆయుధాలమీద కాక, దేశముయొక్క స్థితిగతులపైనా, నైతిక శక్తిమీద ఆధారపడి ఉంటుంది. ఉత్తమమయిన రక్షణ విధానము ప్రజలయొక్క నైతిక విధానంపైనే ఆధారపడి వుంటుందన్న నిశ్చయానికే వస్తాము, అంతర్జాతీయ రంగంలోని రక్షణ విధానము యితర దేశములతోడి మైత్రియే. మైత్రి గౌరవించబడుటవల్లనే లభిస్తుందని అందరికీ తెలిసిన విషయమే. మనం బలహీనముగా కాని, సోమరితనముగా కానిఉంటే మనకి ఎవరి మైత్రీ లభించదు. భయముచేత పీడింపబడనివారు, తమకు మంచిదని తోచిన దానిని తమ సామర్థ్యమునకు తగిన విధంగా చేసేవారు మరియు ఇతర బలాలు, యితర దేశాల వత్తిడిచేత ఇటు అటు పోక ఒకే లక్ష్యమును కల్గినవారు, యితరులచేత గౌరవింపబడుతారు, ఆ గౌరవం మూలముగా మైత్రి అభివృద్ధి చెందుతుంది."

జవహర్‌లాల్ నెహ్రూ

బాలలు నిర్భయంగా పెరుగుటకైన సమాజము కొరకు కృషిచేసి అందుకే జీవించిన శ్రీ జవహర్‌లాల్ స్మృతికొరకు.

DA 65/488

ఆఖరి వారం

గోషామహల్ - హైదరాబాద్

గ్రేట్ ఓరియంటల్ సర్కస్



మా ఆఖరి 2 ప్రదర్శనలను గమనించండి

రాబోవు సోమవారం 22-11-1965

ఎంపిక కార్యక్రమాలు ప్రదర్శించబడుచున్నవి.

మరువరాని మహత్తర రావకాశం

AA

19-11-65 శుక్రవారం మ॥ 12-15కు

గొప్ప విడుదల

ప్రకటనానందనమైన సంగీతం మహత్తర ప్రణయ సన్నివేశాలతో రామానందసాగర్ సమర్పించుచున్న

రామానంద్ సాగర్ వారి:

* ఆర్జూ *

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: రామానందసాగర్

సంగీతం: శంకర్ జైకిషన్

తా: రాజేందర్‌కుమార్, సాధన, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్‌హుసేన్, అచలసహదేవ్, ధుమల్, నానాపాల్సీకర్, మాలిక మరియు మహమూద్.

జమ్‌బుల్ హైదరాబాద్ | ఆషా శాలిబండ | మినర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

మరియు నేడు బోరబండ | లక్ష్మి- గుల్బర్గా

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

నవంబర్ 19 వ తేది ఉ॥ 11-30 గం.

విడుదల

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య | సంగీతం: విశ్వనాథన్ రామమూర్తి

పాటలు: సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ | మాటలు: ఆచార్య ఆత్రేయ

దీపక్ - హైదరాబాద్ | నటరాజ్ - సికింద్రాబాద్

శుక్రవారం 19 నుండి ఆదివారం 21 వరకు రోజు 4 ఆటలు

ఉ॥ 11-30, 2-45, 6-00, 9-30

రాజరాజేశ్వరి-వరంగల్

19-11-65 శుక్రవారం మ॥ 12-30కు

గొప్ప విడుదల

అతను మరణించలేదు!

"ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్" తరువాత సైమన్ ఎస్. ఎస్. 117 మిమ్ముల ఉత్తేజపరచే చిత్రం.

ఓ. ఎస్. ఎస్. 117 మరణించలేదు



ప్యాలెస్-హైదరాబాద్

19 తేదీ నుండి 21 వరకు ప్రతిరోజు 4 ఆటలు:

మ॥ 12-30, 3-30, 6-30, 9-30

మరియు పార్టు ఆఫ్ లారెల్ అండ్ హార్డీకూడా ప్రదర్శించబడుచున్నది.

-ప్రీమియర్ ఫిలిమ్ ఎక్స్ఛేంజీ (మద్రాస్-2) రిలీజ్

6 వ సంయుక్త వారం

అత్యధునాతన కథాసంవిధాన [illegible] సమైక సస్పెన్స్‌గల [illegible]

ప్రసాద్స్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు * (కలర్ & బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు | సంగీతం: కె. వి. మహదేవన్ | పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా: నూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, చలం, రామకృష్ణ, చదలవాడ, అల్లురామలింగయ్య, వాసంతి, నిర్మల మున్నగువారు.

కమల్ - హైదరాబాద్ | రాజేశ్వర్ - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

శివ వారం శ్రీ నివాస్ - వరంగల్

-పూర్ణ పిక్చర్స్ రిలీజ్

Edited printed and published by N. Narotham Reddy M.A. for the Golkonda Publications Ltd Hyderabad A. P.